సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 13 మార్చి 2024 : పేజీలు 10

## మహానగరానికి తాగునీటికి

# ఢోకా లేదు



- జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి వెల్లడి
- జలాశయాల్లో తగినంత నీటి నిల్వలు
- అదనపు జలాల కోసం ఎమర్జెన్సీ పంపింగ్‌కు ఏర్పాట్లు
- ప్రజలెవరూ ఆందోళనకు గురి కావద్దని జలమండలి విజ్ఞప్తి

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఈ వేసవిలో హైదరాబాద్ మహానగర ప్రజల తాగు నీటి అవసరాలకి సరిపడా నిల్వలు ఉన్నాయని.. అందువల్ల నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని జలమండలి స్పష్టం చేస్తోంది. ప్రధాన జలాశయాలైన నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో సరిపడా నీరు లేనందున.. నగర వాసులకు తాగునీటి సమస్య తలెత్తుతుందని కొన్ని వార్తా పత్రికలు కథనాలు ప్రచురించాయి. ఈ నేపథ్యంలో జలమండలి ఈ విషయంపై క్లారిటీ ఇస్తుంది. ఓఆర్ఆర్ వరకు విస్తరించిన హైదరాబాద్ మహా నగర వాసుల తాగునీటి అవసరాల కోసం జలమండలి.. నాగార్జున సాగర్ జలాశయం, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్ – 1, 2, 3 ల ద్వారా రోజుకి 270 ఎంజీడీల నీటిని తరలిస్తోంది. ఈ లెక్కన నెలకు 1.38 టీఎంసీల నీటిని సరఫరా చేస్తుంది. అయితే ఈ రోజు (తేది: 12.03.2024) నాటికి నాగార్జున సాగర్ నీటి నిల్వ సామర్థ్యం 138.73 టీఎంసీ, 514.10 అడుగులు ఉంది. గతేడాది ఇదే రోజున 187.07 టీఎంసీలు, 539.40 అడుగుల నీరు ఉంది. ప్రస్తుతం రిజర్వాయర్‌లో డెడ్ స్టోరేజీ మిగతా 2లో

## ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే

# బిజెపి ప్రధాన లక్ష్యం

- కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి
- 4వ వన్దే భారత్ ట్రైన్ సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం ప్రారంభం
- చర్లపల్లి టెర్మినల్ ప్రారంభం





సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : ఈరోజు సికింద్రాబాద్ నుండి విశాఖ పట్నం వరకు వెళ్లే నాల్గవ వందే భారత్ ట్రైన్ కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ రైల్వేలో ప్రయా ణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం మరియు రైల్ వేగాన్ని పెంచాలని ఉద్దేశంతో డబుల్ లైన్స్ ను త్రిబుల్ లైన్స్గా మార్చడం జరుగుతుంది అని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణా లతో వందేబారత్, అమృతాఎత్ భారత్తో నూతన రైళ్లను దేశీయ టెక్నాలజీతో ప్రారంభించడం జరిగి ంది అని పేర్కొన్నారు. రూ.700 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ మరియు రూ.500 కోటిలతో అభివృద్ధి చేస్తున్నాము పునరుద్ధిస్తు న్నాము అని తెలిపారు. త్వరలో చర్లపల్లి టెర్మినల్ కూడా అందు బాటులోకి వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బిజెపి కార్పొరేటర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలా అభివృద్ధి పనులను

# త్వరగా పూర్తి చేయండి

- రామారావునగర్‌లో నాలాను పరిశీలించిన ఎమ్మెల్యే
- స్థానిక ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టండి
- ఎమ్మెల్యే మాధవరం, కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్న్యూస్ : కూకట్పల్లి నియో జకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రామారావు నగర్ లో మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా బేగం, మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, ఇఇ సత్యానా రాయణ, ఎఇ రంజిత్ లతో కలిసి నాలా పను లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మురికి కాలువ శాశ్వత పరిష్కారానికి సుమారు పదహారు కోట్ల రూపాయలతో బబ్బుగూడ నుండి రామారావు నగర్ మీదుగా బోరబండ మెయిన్ రోడ్డు వరకు పనులు ప్రారంభించామని తెలిపారు. ఇందులో భాగంగా బబ్బుగూడ నుంచి రామా రావు నగర్ వరకు 50 మీటర్ల పొడవు వరకు పూర్తయిందని మిగతా 30 మీటర్లు బ్యాలెన్స్ ఉందని తెలిపారు. జరుగుతున్న పనులు మధ్య లో ఆపేయడంతో స్థానికంగా నివసిస్తున్న ప్రజలకు ఎంతగానో ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుందని అన్నారు. త్వరితగ తిన పనులు మొదలుపెట్టి రానున్న వర్షాకాల ంను దృష్టిలో ఉంచుకొని పనులు పూర్తి చేయా లని అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, రామారావు నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటయ్య యాదవ్, సంజీవ, రామ్ రెడ్డి, జ్ఞానేశ్వర్, సంజీవరెడ్డి, రాజ్ కు మార్, వెంకటరమణ, మహమ్మద్ మిరాజ్, సూరి, కిషోర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహానగరానికి తాగునీటికి ఢోకా లేదు

**మొదటి పేజీ తరువాయి :**

లెవల్ పైన (510 అడుగుల పైన) 7.06 టీఎంసీల నీటి లభ్యత ఉంది. కాబట్టి.. ఈ వేసవిలో హైదరాబాద్ నగరానికి తాగునీటి కొరత ఉండదు. జలమండలి అధికారులు ఎప్పటికప్పుడు ప్రాజెక్టు పరిస్థితుల్ని పర్యవేక్షిస్తున్నారు. నగరానికి అవసరమైన 270 ఎంజీడీల నీరు సరఫరా చేయడానికి ఎలాంటి ఆటంకాలు ఉండవు. రానున్న నాలుగు నెలల వరకు అనగా ఈ జులై చివరి నాటికి కావాల్సిన నీరు సరఫరా చేసేందుకు ఎమర్జెన్సీ పంపింగ్ ఏర్పాట్ల పనులు పూర్తి కావస్తున్నాయి. జలాశయంలో నీటి మట్టం 510 అడుగులకు చేరగానే.. ఈ ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా హైదరాబాద్ కు సరిపడా నీటిని సరఫరా చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని జలమండలి తెలిపింది.మరోవైపు గోదావరి జలాల కోసం ఎల్లంపల్లి జలాశయంలో డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తరలించేందుకు అత్యవసర పంపింగ్ చేయడానికి అవసరమైన ప్రక్రియ మొదలు పెట్టింది. దీంతో పాటు అవసరాన్ని బట్టి ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జంట జలాశయాల నుంచి అదనపు జలాలను తరలించేందుకు సమాయత్తమవుతోంది. ఇవే కాకుండా.. సింగూరు, మంజీరా జలాశయాల్లో సంతృప్తికరమైన నీటి నిల్వలు ఉన్నాయి. కాబట్టి.. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది ఉండదు. అందువల్ల నగర ప్రజలు ఎలాంటి ఆందోళనలకు గురి కావద్దని జలమండలి విజ్ఞప్తి చేస్తోంది.

## విద్యార్థులు గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి : విజయ్ కుమార్





కొంపల్లి మేజర్ న్యూస్ : విద్యార్థులు పుస్తకాలతోపాటు గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రను చదవాలని జ్ఞానమే శక్తి అని, ధృఎడ సంకల్పం, నిబద్ధత అలవర్చుకోవాలని, విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పయనించాలని హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్ సూచించారు. మంగళవారం జగద్గిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి సింగల్ పేరెంట్స్ 30 మంది విద్యార్థులకు హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పరీక్షల కిట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తాము చేసే సాయం చంద్రునికి నూలు పోగు వంటిదని అన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి పాఠశాలకు, తల్లి తండ్రులకు పేరు తేవాలని చెప్పారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి ఇతరులకు సహాయం చేసేవిధంగా జీవించాలన్నారు. ఈ కార్యకమ దాతలు వినయ్, రవీందర్ రెడ్డి, గణిత లకు సంస్థ అధ్యక్షులు విజయ్ కుమార్ ప్రత్యేక కృఎతజ్ఞతలు తెలిపారు. అనంతరం సామజిక వేత్త మధుబాబు చికిలే మాట్లాడుతూ మన జీవితంలో ఏది ఉండదో ఆ బలహీనతను బలంగా మార్చుకొని జీవితంలో ఎదగాలి అన్నారు. యువ నాయకులు రాయి విఘ్నేష్ మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో గౌరవం సంపాదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంల బీ ఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రాయి విఘ్నేష్, ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర బోస్ రెడ్డి, ఉపాధ్యాయ బృఎందం, హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ బాలల విభాగం కన్వీనర్ తూటే సాత్విక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన అభివృద్ధి పనులను ప్రారంభించిన కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి డి.పోచంపల్లిలోని 8వ వార్డులో రూ.60 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం వైస్ చైర్మన్ పద్మారావు, స్థానిక కౌన్సిలర్ సాయి యాదవ్ తో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృఎద్ధికి ఎల్లవేలలా కృఎషి చేస్తామని, ప్రజాసంక్షేమం కొరకు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. నిర్మిస్తున్న పనులలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహేందర్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ వెంకటేష్, మునిసిపల్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కోల్తూర్ మల్లేష్ ముది రాజ్, కాలనీ ప్రెసిడెంట్ సర్వర్, నాయకులు వసిం, ప్రసాద్, మబ్బు, క్రిష్ణ, మధు, హీరా నాయక్, ఇమ్రాన్, ఖాన్ సాబ్, ముస్తఫా, కిరణ్, తులసి రెడ్డి, ప్రవీణ, భీమ య్య, జహంగీర్, స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుకు ముందడుగు వేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు

### కార్పొరేషన్‌తోనే సరిపెట్టకుండా రిజర్వేషన్ల సమస్యను పరిష్కరించాలి : మెపా తెలంగాణ రాష్ట్ర కమిటీ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశం లో ముదిరాజ్ ల చిరకాల వాంఛ అయిన కార్పేషన్ ఏర్పాటుకు ముందడుగు వేసిన నూతన ప్రభుత్వానికి , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,బీసీ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్లకు మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ,ప్రధాన కార్యదర్శి బి. సంజీవన్ కుమార్,గౌరవ అధ్యక్షులు బి. డా.జగన్ మోహన్ లు ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం రాష్ట్ర అద్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... గతంలో మెపా, వివిధ ముదిరాజ్ సంఘాల అభ్యర్థనల మేరకు కార్పోరేషన్ ఏర్పాటు చేయడం శుభపరిణామమని మీడియా తో అన్నారు. అలాగే ఎన్నికల మేనిఫెస్టో లో ముదిరాజ్ లని బీసీ( డి) నుండి బీసీ( ఏ) లోకి మార్చి రిజర్వేషన్లను మారుస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కావున ఆ దిశగా కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# సీఏఏపై దుష్ప్రచారం

- సిటిజన్ షిప్ ఇచ్చేందుకే అమలు
- రాహుల్ గాంధీ ఖర్గే దుష్ప్రచారం చేస్తున్నారు
- చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : దేశంలో అమలులోకి వచ్చిన సీఏఏపై (సిటిజన్ అమెండ్‌మెంట్ యాక్ట్) దుష్ప్రచారం జరుగుతున్నదని చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఏఏ చట్టం అమలు కావడంపై సంతోషంగా ఉందన్నారు. దీనిపై రాహుల్ గాంధీ,ఖర్గే అవగాహన లేకుండా వ ాట్లాడ ుత ు్నార ని మండిపడ్డారు. సీఏఏ అనేది సిటిజన్ షిప్ తీసేసేది కాదు.. ఇచ్చేదని పేర్కొన్నారు. పక్క దేశాల్లో మైనార్టీలను హింసిస్తే భారత దేశం స్వాగతం చెబుతున్నదన్నారు. భారత్ నుంచి ఎవరూ ఇతర దేశాలకు పారిపోవడం లేదు. ఇతర దేశాల్లో హింసకు గురైన వారే ఇక్కడకు వస్తున్నారన్నారు. ఇది వారికి సువర్ణావకాశం అని చెప్పారు. కానీ దీనిపై రాజకీయ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. భారత్‌లో అమలు చేస్తున్న సీఏఏను పాకిస్తాన్,బంగ్లాదేశ్లో అమలు చేయగలరా అని ప్రశ్నించారు. ఇక్కడి నుంచి ముస్లింలు పాకిస్తాన్‌కు వలస వెల్లడం లేదని పేర్కొన్నారు. పీఎం మోడీ పాలనలో భారత్‌లో హిందూ ముస్లింలు కలిసిమెలిసి జీవిస్తున్నారని అన్నారు. రంజాన్ నెలలోని మొదటి రోజు హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియానికి అమిత్‌షా వచ్చారన్నారు. ఈ సందర్భంగా మైనార్టీలను ఆదుకునేవాళ్లమని, త్రిపుల్ తలాక్‌ను రద్దు చేశామని చెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మైనార్టీలకు ఏమీ చేయలేదన్నారు. చేతి వృఎత్తుల వారిని ఆదుకునేందుకు పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద ట్రైనింగ్, స్టై ఫండ్, రూ.పది లక్షల వరకు లోన్ కూడా ఇస్తున్నామన్నారు.

## కసిరెడ్డి భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరిన శ్రీకృష్ణ భక్తురాలు వి. అనూరాధ



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ కు చెందిన శ్రీకృఎష్ణ భక్తురాలు వి.అనూరాధ మంగళవారం భారతీయ జనతా పార్టీ(బీజేపీ)లో చేరారు. బీజేపీ రాష్ట్ర నాయకులు, వికారాబాద్ నియోజకవర్గ ఇంచార్జి కసిరెడ్డి భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో అనురాధ బీజేపీలో చేరగా, పార్టీ కండువాతో భాస్కరరెడ్డి ఆహ్వానించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ద్వారానే సనాతన ధర్మం కాపాడబడుతుందని, మరోసారి నరేంద్ర మోడీని ప్రధాన మంత్రిని చేసే లక్ష్యంతో బిజెపిలో చేరినట్లు అనురాధ తెలిపారు. ఈ సందర్భంగా కసిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ నినాదంతో బీజేపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరుతుందని, ఈ దఫా 400 పైచీలుకు స్థానాల్లో విజయం సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో బొక్క బాల్ రెడ్డి, గూడూరి త్రినాథ్, నందనం వినయ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

అల్లాపూర్ పోలీస్ స్టేషన్ నుండి బదిలీ అయ్యి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా నియమితులైన ఎస్.ఆంజనేయులుని మర్యాద పూర్వకంగా కలిసి సాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ మేడ్చల్ జిల్లా అర్బన్ అధికార ప్రతినిధి అమ్రేష్ రాజు

– అల్లాపూర్, మేజర్ న్యూస్ :



# నగరానికి విచ్చేస్తున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేపట్టండి

-కలెక్టరు అనుదీప్ దురిశెట్టి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃభారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముగారు ఈ నెల 15,16వ తేదిల్లో హైదరాబాద్ నగరాన్ని పర్యటించనున్నందున వారి పర్యటనకు ఏకధ్బందిగా అన్ని ఏర్పాట్లు చేపట్టిన,పర్యటనను విజయవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్రపతి నిలయంలోని సమావేశ మందిరంలో పోలీసు,ఆర్. అండ్ బి.,ఫైర్, ఏనర్జీ,బి.ఎస్.ఎన్.ఎల్.,ఐ.టి., పి.ఆర్. అండ్ ఆర్.డి.,కంటోన్మెంట్ అధికారులతో నిర్వహించిన కో-ఆర్డినేషన సమావేశంలో జిల్లా కలెక్టరు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 15వ తేదిన హైదరాబాద్‌కు చేరుకుని, శంషాబాద్ మదనపల్లిలోని కన్హా శాంతివనం,సికింద్రాబాద్‌లోని బొల్లారం రాష్ట్రపతి నిలయంను సందర్శిస్తారని ఆయన తెలిపారు. ఈనెల 16వ తేదిన ఉదయం 11.00 గంటలనుంచి 11.30 గంటలకు రాష్ట్రపతి నిలయంలో గడుపుతారని,మధ్యాహ్నం 12.00 గంటలకు అక్కడినుంచి బయలుదేరి వెళ్ళుతారని ఆయన పేర్కొన్నారు. భారత రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లలో ఏలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా ప్రొట్రోకాల్ ప్రకారం పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ అధికారులు,లా అండ్ ఆర్డర పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని, ఆర్. అండ్ బి. అధికారులు బారికేటింగ్,రోడ్ల మరమ్మతు పనులు,లైటింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. అగ్నిమాపక శాఖ, ఫైర్ ఫైటర్స్‌నుకూడ అందుబాటులో ఉంచాలని, వైద్య,ఆరోగ్య శాఖ వైద్యులను,మెడిసిన్స్‌ను అందుబాటులో ఉంచాలని, ఆర్పి నిలయం సిబ్బంది పరిసరాల్లో చెత్త చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచి,నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు సి.ఈ.ఓ. ఈ.ఈ. అర్. అండ్ బి. శ్రీనివాస్‌రావు, డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. జె. వెంకటి,ఏ.సి.పి. వి.వి.ఎస్. రామలింగరాజు, అగ్నిమాపక శాఖ అధికారి మధుసూదన్‌రావు, ఆటవీ శాఖ అధికారి వి. జ్యోతి, ఆర్డీవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో మరోసారి బిజెపి ప్రభుత్వం

## కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేశం కోసం ధర్మం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కేంద్రంలో మరోసారి బిజెపి ప్రభుత్వం రాబోతుందని వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. నగరంలో జరుగుతున్న విజయ సంకల్ప సమ్మేళన సభను పురస్కరించుకొని వనస్థలిపురం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్‌సిఐ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు నూతి శ్రీనివాస్, ఆర్మీ వెంకట్‌రెడ్డి, చిన్నా యాదవ్, భార్గవ్ తేజ, మదు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకంను గెలుచుకున్న పి.శ్రవణ్‌కుమార్‌ను సత్కరించిన దేవాదాయ శాఖ కమిషనర్ వి.అనిల్‌కుమార్



సిటీబ్యూరో, మేజర్ న్యూస్ః ఎల్.బి. స్టేడియంలో ఈనెల 9వ తేదిన జరిగిన రాష్ట్ర స్థాయి 65 కె.జి.ల విభాగం పవర్ లిఫ్టింగ్ ఛాంపి యన్ షిప్‌లో స్వర్ణ పతాకాన్ని సాధించిన పి. శ్రవణ్‌కువూర్‌ను దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ వి. అనిల్‌కుమార్ ప్రత్యేకంగా శ్రవణ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించి, మెమోంటోను అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం కమీషనర్ వి. అనిల్‌కుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని పోటీల్లో పాల్గొని,అంతర్జాతీయ స్థాయికి ఏదగాలని ఆయన ఆకాంక్షించారు.



ముషీరాబాద్ నియోజకవర్గం అభివృాఎద్ధికి కట్టుబడి ఉంటానని అన్నారు ఎంపి,డా కె.లక్ష్మణ్ ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్,అశోక్ నగర్ లో ని స్ట్రీట్ నెంబర్ 4లో ఓపెన్ జిమ్ మరియు అశోక్ నగర్ కల్చరల్ కమ్యూనిటీ హాల్‌లో ఫర్నిచర్,టేబుల్స్, అల్మారలను ఆయన అందించారు. సి.ఎస్.అర్ నిధులతో ఎం.పి, డాక్టర్ కె.లక్ష్మణ్ నేతృాఎత్వంలో, గాంధినగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. :ముషీరాబాద్ మేజర్ న్యూస్.

**IN THE COURT OP THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD**

I.A. No. 543 OF 2023
IN
O.S.NO. 815 OF 2019

BETWEEN
Smt. Baddam Prabhavathi & anothrs ...Petitioner/Plaintiff
AND
Smt. Laxmi and others ...Respondents/ Defenclants No.(7 to 14)

TO,
1. B. Sunitha W/o B. Yadagiri Aged -40 years, Occ: Sweeper Work, R/O H.No.16-11-511/D/189. Shalivahana Nagar, Moosarambagh, Malakpet, Hyderabad (R-7) 2. C. Sujatha W/o venkanna, Aged 41 years, Occ: Labour Work, R/o H.No. 16-11-511/D/189/14, Shalivahana Nagar, Moosarambagh, Malakpet, Hyderabad (R-8). 3. V. Lalitha W/o V. Mallesham, Aged 30 years, Occ: Sweeper Work, R/o H.No.16-11-511/D/188/A, Shalivahana Nagar, Moosarambagh, Malakpet, Hyderabad (R-9). 4. K. Pavani W/o K. Nagaraju, Aged 21 years, Occ: Labour Work, R/o H.No.16-11-511/D/196, Shalivahana Nagar, Moosarambagh, Malakpet, Hyderabad (R-10). 5. V. Madhavi W/o V. Srinu, Aged 31 years, Occ: Labour Work, R/o H. No. 16- 11-511/D/189, Shalivahana Nagar, Moosarambagh, Malakpet, Hyderabad (R-11). 6. E. Balamani W/o B. Madhu, Aged 36 years, Occ: Sweeper Work, R/o H. No. 16- 11-511/D/189, Shalivahana Nagar, Moosarambagh, Malakpet, Hyderabad (R-12). 7. A. Nirmala W/o A. Shankar Prasad, Aged 28 years, Occ: Labour Work, R/o H.No.16-11-511/D/189, Shalivahana Nagar, Moosarambagh, Malakpet, Hyderabad (R-13). 8. D. Divya Bharathi D/o Laxmaiah, Aged 21 years, Occ: Sweeper Work R/o H.No.16-11-511/D/189, Shalivahana Nagar, Malakpet, Hyderabad (R-14).

<u>Notice</u>

Please take the notice, that the above named plaintiff has filed the above suit against you and others as the defendants No.7 to 14 for injunctions for open land to an extent of 1618 Sq. Yards in Sy. No.36 situated at Shalivahana Nagar, Moosarambagh, Hyderabad and the same was amended as impleadment of defendants as party to suit by filing an application accordingly the Honble Court ordered notice to the respondent/ defendants No.7 to 14 below mention and said suit is posted to 19-03-2024 for your appearance. Therefore you may appear in person or through an Advocate by 10:30. A.M. On 19-03-2024. In case of your absence on the said date and time before the said court, the matter will be decided ex-parte.

(BY THE ORDER OF THE HON'BLE COURT)
**B. SREENIVASULU** *B.Com., L.L.M.*
ADVOCATE
Flat No.211, Santosh Plaza Apartments, Nagarjuna Sagar Road, Vijayanagar Colony, Saidabad, Hyderabad-500059,
Cell : 98490 97394

**IN THE COURT OP THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD**

I.A. No. 544 01: 2023
IN
O.S. No. 815 OF 2019

BETWEEN:
Smt. Baddam Prabhavathi & mothers ...Petitioner/Plaintiff
AND
Smt. Laxmi and others ....Respondents/ Defendants No.(7 to 14)

TO,
1. B. Sunitha W/o B. Yadagiri Aged -40 years, Occ: Sweeper Work, R/O H.No.16-11-511/D/189. Shalivahana Nagar, Moosarambagh, Malakpet, Hyderabad (R-7) 2. C. Sujatha W/o venkanna, Aged 41 years, Occ: Labour Work, R/o H.No. 16-11-511/D/189/14, Shalivahana Nagar, Moosarambagh, Malakpet, Hyderabad (R-8). 3. V. Lalitha W/o V. Mallesham, Aged 30 years, Occ: Sweeper Work, R/o H.No.16-11-511/D/188/A, Shalivahana Nagar, Moosarambagh, Malakpet, Hyderabad (R-9). 4. K. Pavani W/o K. Nagaraju, Aged 21 years, Occ: Labour Work, R/o H.No.16-11-511/D/196, Shalivahana Nagar, Moosarambagh, Malakpet, Hyderabad (R-10). 5. V. Madhavi W/o V. Srinu, Aged 31 years, Occ: Labour Work, R/o H. No. 16- 11-511/D/189, Shalivahana Nagar, Moosarambagh, Malakpet, Hyderabad (R-11). 6. E. Balamani W/o B. Madhu, Aged 36 years, Occ: Sweeper Work, R/o H. No. 16- 11-511/D/189, Shalivahana Nagar, Moosarambagh, Malakpet, Hyderabad (R-12). 7. A. Nirmala W/o A. Shankar Prasad, Aged 28 years, Occ: Labour Work, R/o H.No.16-11-511/D/189, Shalivahana Nagar, Moosarambagh, Malakpet, Hyderabad (R-13). 8. D. Divya Bharathi D/o Laxmaiah, Aged 21 years, Occ: Sweeper Work R/o H.No.16-11-511/D/189, Shalivahana Nagar, Malakpet, Hyderabad (R-14).

<u>Notice</u>

Please take the notice, that the above named plaintiff has filed the above suit against you and others as the defendants No.7 to 14 for injunctions for open land to an extent of 1618 Sq. Yards in Sy. No.36 situated at Shalivahana Nagar, Moosarambagh, Hyderabad and the same was amended as declaratory suit by filing an application accordingly the Honble Court ordered notice to the respondent/ defendants No.7 to 14 below mention and said suit is posted to 19-03-2024 for your appearance. Therefore you may appear in person or through an Advocate by 10:30. A.M. On 19-03-2024. In case of your absence on the said date and time before the said court, the matter will be decided ex-parte.

(BY THE ORDER OF THE HON'BLE COURT)
**B. SREENIVASULU** *B.Com., L.L.M.*
ADVOCATE
Flat No.211, Santosh Plaza Apartments, Nagarjuna Sagar Road, Vijayanagar Colony, Saidabad, Hyderabad-500059,
Cell : 98490 97394

**IN THE COURT OF THE MACT CUM DISTRICT & SESSIONS JUDGE AT :: MAHABUBNAGAR**
**O.P.No. 458 of 2019**

**Between :**
Ramavath Pari @ Hari ...Petitioner
And
Mohammed Toufeeq and another ... Respondents

**NOTICE**

To
Anees S Khan S/o Shaik Qutbaddin Khan, aged major, Occ : Owner of the Scorpio bearing No.AP28DJ1344 R/o Plot no.8, SP Road, Paigah Colony, Hyderabad. ...Respondent No.2

Take notice that the above O.P. filed for compensation under 166 of M.V. r/w rule 475 of M.V.Rules, against you and others and it is posted on 20-03-2024 for your appearance, in person or through and advocate, in case you failed to appear before this Hon'ble Court on 20-03-2024 at 10:30 AM, the petition will be decided ex-parte.

**"By the order of the Court**
**Sd/- J.Ravi Kumar**
**Advocate, Mahabubnagar**
**Cell : 9440567616**

**IN THE COURT OF THE VII ADDL. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: HAYATHNAGAR**

O.S. No. 124 of 2024

Between:
Smt. Jella Kamalamma & Others ... Plaintiffs
AND
The Tahsildar Abdullapurmet & Others ... Defendants

<u>SUMMONS</u>

To:
All Concerned
Take notice that the above named Plaintiffs have filed the above suit for declaration to declare them as legal heirs and successors of Late Jella Chandramouli who died intestate on 12-06-2022 and also his estate mentioned as Suit Schedule of Property. The above said case stands posted to 21-03-2024 at 10.30 a.m. before the above said Hon'ble Court calling for objections if any from the general public and for their appearance. If anybody having any objections if any and if they fail to appear on the date and time mentioned above either in person or though pleader, the matter will be heard and decided in their absence in accordance with law.

<u>SCHEDULE OF PROPERTY</u>

All that Piece and Parcel of the 115th share House bearing No.7-100 (New No.5-75/1), admeasuring 1000 Sq. Yards or 836.4 Sq. Meters, in Survey Nos.606 and 607, situated at Pedda Amberpet Kalan Village, under Pedda Amberpet Grampanchayat, Abdullapurmet (Hayathnagar) Revenue Mandal, Rangareddy District and bounded by: North: P.W.D. Road to Pedda Amberpet (Adjacent to N H No.9) South: Part of land in Survey No.606 and 607 East : Part of Owner's Land West : Part of Sy. Nos.606 and 607 (Part of Owner's Land)

//BY ORDERS OF THE HONOURABLE COURT//
Sd/- M/s. **S. SHEKHAR REDDY,**
Advocates D.No. 3-9-419/1, araswathinaga Colony, Mansoorabad, Hyderabad-500074.
Mobile No. 7989026886 & 9848092440.
Counsel for the Plaintiffs.

**IN THE COURT OF THE HON'BLE II Addl. DISTRICT JUDGE, R.R. DISTRICT, AT: L. B. NAGAR, HYDERABAD**

I.A.No. 1341 OF 2022
IN
I.A.No. 1340 OF 2022
IN
A.S.No. 7 OF 2020

BETWEEN:
A. Ganesh and 2 others ...Petitioners/ Petitioners/Appellants
V/s
Smt. K. Kalamma and 9 others ...Respondents/Respondents/Defendants

NOTICE

To.
1. Smt. K. Kalamma, D/o. Yettaiah, Aged about: 72 yrs, Occ: House Hold,
2. K. Padma, D/o. Yettaiah, Aged about: 68 yrs, Occ: House Hold, 3. G. Pushpa, D/o. Yettaiah, Aged about: 62 yrs, Occ:House Hold, 4. P. Swaroopa, D/o. Yettaiah, Aged about: 60 yrs, Occ: House Hold, D-1 to D-4 are Residents of H.No. 1-85, Badangpet, Saroornagar Revenue Mandal, R.R. District.
5. B. Sathyanarayana, S/o. Late. B. Venkatniah, Aged about: 69 yrs, 0cc: Ret. Govt. Servant R/o. H.No.11-3-664/139, Parsigutta, Secunderabad.
6. M Bhoomaiah, s/o. Late. Narsimha. Aged about: 64 yrs, 0cc: Business, R/o.H.No.11-3-362/5, Srini vasanagar, Secunderabad. ...Respondents/Respondents/Defendants

Take notice that my client A. Ganesh and 2 others filed the above appeal suit on the file of the Hon'ble IInd Addl. District Judge, R.R. District. The appeal is posed to 27-03-2024 for appearance of Resnondents No.1 to 6.

The Respondent Nos. 1 to 6 are hereby informed to appear in person or through advocate on 27-03-2024 at 10-30 Am before the: above said Hon'ble Court failing which matter will be decided exparte accordingly.

M/s. **Ogirala Ramesh, A. Anil Kumar D. Surya Kumari,** Advocates
3-14-16, Srinivasapuram, Ramanthapur, Hyderabad-13, Cell : 9246153206

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDITIONAL METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR**

O.S.NO.118 OF 2024

BETWEEN:
GANGILI @ GANGILE BHADRAKALA And others .. PLAINTIFFS
A N D
THE TAHSILDAR, Abdullapurmet Mandal, And others .. DEFENDANTS

To
D-2 ALL CONCERNED

NOTICE

The Plaintiffs had filed the above suit for Declaration to declare the Plaintiffsare the legal heirs and successors of the deceased Gangile Dasu @ Dasu @ Gangili Dasu who died on 05.07.2020 in respect of Plot No.7, admeasuring 350 sq.yds or 292.6 sq.mts in Sy.Nos.237, 243, 244, situated at Injapur Village, Abdullapurmet Mandal (erstwhile Hayathnagar Mandal), Ranga Reddy District and bounded on North: Plot No.8, South: Plot No.6, East: Plot No.33 and West: 80 Feet Wide Road. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 14.03.2024 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/- **M.RAMA KRISHNA, N. UDAYA SRI,** Advocates,
7-4-12/27, Thirumala Colony, Sagar Ring Road, Biramalguda, L.B.Nagar, Hyderabad.Phone:9849238349

# అభివృద్ధి చెందుతున్న బ్రాండ్ పాలసీబజార్



Mr. AV Rao
Mr. S. Nagaraj

హైదరాబాద్, మేజర్ న్యూస్; తమ సలహా బోర్డు పైకి ముగ్గురు పరిశ్రమ నాయకులను స్వాగతించిన పాలసీబజార్ ఫర్ బిజినెస్ భారతీయ వ్యాపారాల బీమా అవసరాలను తీర్చడానికి అంకితమైన, వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న బ్రాండ్, పాలసీబజార్ ఫర్ బిజినెస్, తమ అడ్వైజరీ బోర్డ్లో ముగ్గురు ప్రముఖ సభ్యులు చేరినట్లుగా ప్రకటించింది: వీరిలో దినేష్ వాఘేలా, ఏవి రావు మరియు ఎస్. నాగరాజ్ ఉన్నారు. ఈ పరిశ్రమ అనుభవజ్ఞులు వ్యాపార బీమా ల్యాండ్స్కేప్లో పాలసీబజార్ ఫర్ బిజినెస్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తారు.దినేష్ వాఘేలా అసోసియేట్ డైరెక్టర్ మెంటర్ పాత్రను స్వీకరించారు. అయన తనతో పాటు పాలసీబజార్కు విస్తృాఎతమైన నైపుణ్యం మరియు పరిజ్ఞానం తీసుకువచ్చారు. పలు బీమా కంపెనీలలో వివిధ హోదాలలో ఆయన పనిచేశారు. భీమా పరిశ్రమలో అనుభవజ్ఞుడైన నిపుణుడు, ఏవి రావు సలహా మండలి సభ్యునిగా చేరారు. అతని వ్యూహాత్మక పరిజ్ఞానం బ్రాండ్ విజయానికి గణనీయంగా దోహదపడతాయని భావిస్తున్నారు. బయోటెక్నాలజీ, ఇంజినీరింగ్, రవాణా, రక్షణ మరియు సమాచార సాంకేతికత వంటి విభిన్న రంగాలలో నావిగేట్ చేయడంలో నిరూపితమైన ట్రాక్ రికార్డ్తో, రావు యొక్క నైపుణ్యం అధిక-విలువ నష్టాలను నిర్వహించడంలో అతనిని విలువైన ఆస్తిగా నిలిపింది.ఎస్ . నాగరాజ్, రిటైర్డ్ చీఫ్ రీజనల్ మేనేజర్ మరియు యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కోలో లార్జ్ కార్పొరేట్ బ్రోకర్స్ సెల్ హెడ్, బిజినెస్ అడ్వైజరీ బోర్డు కోసం పాలసీబజార్లో చేరారు. సెగ్మెంట్ కు మార్గదర్శక ఆరోగ్య కవరేజీతో సహా అతని ఫార్వర్డ్-థింకింగ్ విధానం, పరిశ్రమ యొక్క భవిష్యత్తును రూపొందించడంలో అతని నిబద్ధతను ఉదహరిస్తుంది.పిబి ఫర్ బిజినెస్ హెడ్ సజ్జా ప్రవీణ్ చౌదరి మాట్లాడుతూ , భారతదేశంలోని బిజినెస్ ఇన్సూరెన్స్ స్పేస్లో సుసంపన్నమైన మరియు సమీకృాఎత పరిష్కారాల కోసం సూచిని తరలించడంలో బ్రాండ్కు సహాయపడే దిశలో ఈ సలహా బోర్డు ఒక ముందు అడుగు.. అని అన్నారు.

## ఈ నెల 15,16 లలో తెలంగాణ అస్తిత్వ పోరాట సాహిత్యం - సమాలోచన అంశంపై రెండు రోజుల తెలుగు జాతీయ సదస్సు ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు అందజేసిన నిర్వాహకులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్నగర్ తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో ఈనెల 15,16వ తేదీలలో తెలంగాణ అస్తిత్వ పోరాట సాహిత్యం - సమాలోచన అనే అంశంపై రెండు రోజుల తెలుగు జాతీయ సదస్సుఈ నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జోత్స్నప్రభ తెలియజేశారు. ఈ సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం అధ్యాపకులు పోలీస్ అధికారులు అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ పి. కాశిరెడ్డి, వనస్థలిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్రెడ్డి, హయతనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణను నక్క ఫౌండేషన్ చైర్మన్, విద్యాభిమాని నక్క శ్రీనివాస్యాదవ్తో కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, విశ్వ విద్యాలయాలు, సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలు, ఇతర కళాశాలల నుంచి ఎందరో అధ్యాపకులు పత్ర సమర్పణ చేయనున్నారని నిర్వాహకులు తెలియజేశారు. ఈ సన్నాహక కార్యక్రమాలలో డాక్టర్ కె. సురేష్, డాక్టర్ చింతల రాకేష్ భావని, డాక్టర్ గంజి శశిధర్, డాక్టర్ బి. రవీందర్, డాక్టర్ టి. శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సదస్సు నిర్వహణలో విద్యాభిమాని నక్క శ్రీనివాస్యాదవ్ సహకారం మరువలేనిదంటు వారి సేవా కార్యక్రమాలను కళాశాల ప్రిన్సిపాల్ కొనియాడారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవ వేడుకలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ సాహెబ్నగర్లోని శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం నవమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగాయి. ఈనెల 10వ తేదీన ప్రారంభమైన వేడుకలు మంగళవారం అమ్మ వారికి సహస్ర నామార్చన, వసంతోత్సవం తీర్ధ ప్రసాద వితరణ కార్యక్రమాలతో ముగిశాయి. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ బుద్దోలు సదానందంగౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్త సహదేవ్, కోశాధికారి కొత్త రవీందర్గౌడ్, అశోక్ సింగ్, కొత్త శ్రీరాములుగౌడ్, డాక్టర్ రఘువీరాచారి, సత్యనారాయణ, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## అభయప్రదాత పంచముఖ ఆంజనేయస్వామి : మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆపత్కాలంలో ఉన్న ప్రజలకు అభయప్రదానం చేస్తూ తనను కొలిచే భక్తులను పంచముఖుడు సర్వవే ళలా కాపాడుతాడుతాడని ప్రజలకు హను మంతుడి కరుణాకటాక్షాలు ప్రసాదించాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2లో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారికి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి నూతన రజత(వెండి) పాదములు అభిషేక, అలంకరణ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ నాయకులు, స్థానిక కాలనీ వాసులు, డివిజన్ ఆయా కాలనీ వాసులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనుపమ నగర్ కాలనీలో వైభవంగా శివపార్వతుల కళ్యాణం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ అనుపమ నగర్ కాలనీలో నీ శ్రీశ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి సహిత గణపతి ,సూర్య ,అంబిక భవాని ,శంకర స్వామి వార్ల ఆలయంలో చతుర్ధ బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటిరోజు సోమవారం శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరిపించారు. కాలనీ అధ్యక్షులు వెంకటరెడ్డి దంపతులు ప్రముఖులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం ఉ 8గం లకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకము, అమ్మవారికి అభిషేకము, చండీహోమము మండప పూజలతో పూజా కార్యక్రమాలు ప్రారంభమైనాయి. శాంతి మండప పూజలు, నీరాజన, మంత్ర పుష్పాదులు, చతుర్వేద స్వస్తి, తీర్థ ప్రసాద వితరణ తో పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిపించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని కనుల పండువగా వీక్షించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాలకమండలి ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, ఎర్రగడ్డ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి కంజర్ల పల్లవి మహేందర్ యాదవ్ దంపతుల 25వ వివాహ వార్షికోత్సవ వేడుకలు సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగాయి. సనత్నగర్లోని స్కై మాల్లో జరిగిన ఈ వేడుకల్లో ఆ పార్టీ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు రఘువీర్, సురేష్ చారి, అనిల్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రవిచందర్ గౌడ్, మహేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లో పార్కుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

### ఆరంభ టౌన్ షిప్లో చిల్డ్రన్స్ పార్క్ ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ ఆరంభ టౌన్ షిప్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్ ను మంగళవారం శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ...పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అదేవిదంగా కాలనీ వాసులకు యోగా నిర్వహించేందుకు ఈ పార్క్ ఉపయోగపడుతుందని అన్నారు.డివిజన్ లో పార్కుల అభివృాఎద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరంభ టౌన్ షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్ర రాథోడ్, మధుసూదన్ రెడ్డి, బిక్షపతి, రెహనా బేగం, రాజేష్, దాసరి సరిత, గోపాల్ యాదవ్, రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, నాగరాజ, కుటుంబరావు, అరుణ శ్రీ, చూడామని, హాసిని, రామారావు, నయిముద్దీన్, మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ కమిషనర్ రోనార్డ్ రోస్‌ని నిధులు మంజూరు చేయాలని కోరిన ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా, మేజర్ న్యూస్, .జీహెచ్ఎంసీ కమిషనర్ రోనార్డ్ రాస్ ని మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఉప్పల్ నియోజకవర్గంలోని పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని వాటికి అవసరమయ్యే నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. వెంటనే కమిషనర్ గారు స్పందిస్తూ నిధులను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్, రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు సాయి జెన్ శేఖర్ ,మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### విజయ సంకల్ప సమ్మేళనానికి

## భారీగా తరలిన బీజేపీ బూత్ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: నగరంలో మంగళవారం జరిగిన బీజేపీ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప నమ్మేళనానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్ నుండి పార్టీ నేతలు పెద్ద ఎత్తున తరళి వెళ్లారు. నగరంలోని ఎల్‌బీ స్టేడియంలో స్టేడియంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పాల్గొన్న ఈ కార్యక్రమానికి పార్టీ డివిజన్ అధ్యక్షులు నందికాశి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో వందలాది మంది బూత్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు బయలుదేరి వెళ్లారు. డివిజన్ పరిధిలోని జీటీఎస్ దేవాలయం నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని పార్టీ సీనియర్ మహిళా నేత అనూహ్యారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.



ముషీరాబాద్ డివిజన్లో ఫుట్పాత్ కళాధార్ నగర్ పార్క్ అభివృాఎద్ధి పనులు ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రాంభించారు.ముషీరాబాద్ నియోజకవర్గం లోని ముషీరాబాద్ డివిజన్ ఫ్రెండ్స్ కాలనీలో టేబుల్ ట్రైన్ తొమ్మిది లక్షల వ్యయంతో ఫుట్ పాత్ పనులు మరియు కళాధార్ నగర్ పార్క్ అభివృాఎద్ధి 14 లక్షల వ్యయంతో పనులను ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ ముఠా గోపాల్ ప్రారంభించారు:ముషీరాబాద్ మేజర్ న్యూస్

## రాష్ట్ర వినియోగదారుల కమిషన్‌లో ఇన్చార్జి రిజిస్ట్రార్ పాలన తక్షణమే రద్దు చేయాలి

### కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మల్లు శివరాం డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర వినియోగదారుల కమిషన్ లో ఇన్చార్జి రిజిస్ట్రార్ల పాలన కొనసాగుతుండడంతో, జిల్లాల కమిషన్ సభ్యుల నియామకంలో అనిచ్చితి నెలకొన్నదని కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ( సి. ఎ ఎఫ్. ఐ.) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మల్లు శివరాం తెలిపారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో సి. ఎఫ్. ఐ తెలంగాణ ప్రధాన కార్యదర్శి డి శారద, ఉపాధ్యక్షులు కూరపాటి మధు, ఏపీ అధ్యక్షులు కే జోసెఫ్ లతో కలిసి వారు మాట్లాడారు. వినియోగదారుల కమిషన్ కి శాశ్వత రిజిస్టార్ లేకపోవడంతో ఇన్చార్జి రిజిస్టార్ పాలన కొనసాగుతుందని తెలిపారు. దీనివల్ల కమిషన్ లో డిపాజిట్ చేసిన డబ్బులు దుర్వినియోగం అవుతున్నాయని, కమిషన్ సభ్యుల రిక్రూట్మెంట్లో తప్పుడు అర్హతలతో నోటిఫికేషన్లు ఇచ్చి అక్రమంగా సభ్యులను నియమిస్తున్నారని ధ్వజమెత్తారు. జిల్లా జడ్జి నియామకానికి ఏడు సంవత్సరాల అనుభవం సరిపోతుండగా, కమీషన్ యందు 15 సంవత్సరాల అనుభవం కావాలని శరతు విధించడం విడ్డూరంగా ఉందని చెప్పారు. కమిషన్ సభ్యుల నియామకానికి సివిల్ సప్లై శాఖ జీవో జారీ చేయాల్సి ఉండగా ఇన్చార్జి రిజిస్టర్, అక్రమ నోటిఫికేషన్ విడుదల చేశాడని అన్నారు. ఈ విధానంలో రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ కు, హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్ కు సభ్యులను నియమించారని అన్నారు. ఈ నియామకంపై మిగిలిన వారు హైకోర్టు వెళ్ళగా స్టే విధించిందని తెలిపారు. కమిషన్ పక్కా భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ అధికారుల అలసత్వం కారణంగా భవన నిర్మాణం జరగటం లేదని వెల్లడించారు. కనుక ఇప్పటికైనా ప్రభుత్వం కల్పించుకొని ఇన్చార్జి రిజిస్టార్‌ను మార్చి పూర్తిస్థాయి రిజిస్టార్ ను నియమించాలని వారు కోరారు.

## అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయి : సీఎన్.రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 6 గ్యారెంటీల సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతీ కుటుంబానికి చేరాల్లన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ప్రజలకు స్పష్టం చేశారు. ప్రజాపాలన దరకాస్తుల పరిశీలనలో భాగంగా రహ్మత్‌నగర్ జీహెచ్ఎంసీ వార్డు కార్యలయంలో ఏర్పాటు చేసిన సెంటర్‌ను సీఎన్.రెడ్డి మంగళవారం సందర్శించి ప్రస్తుత పరిస్థిపై అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవ్వరూ అదర్యపడవద్దు గృహజ్యోతి పథకం నేటికీ అమలు కాని వారు రహ్మత్‌నగర్, హెచ్ఎఫ్‌నగర్‌లోని వార్డు కార్యలయంలో తమ వద్ద ఉన్న పత్రాలను సమర్పించాలని సూచిస్తు సంబంధిత అధికారులు పరిశీలించి అర్హులైన ప్రతీ వారికి గృహజ్యోతి పథకం అమలుకు చర్యలు తీసుకుంటున్నామని లబ్ధిదారులకు సీఎన్.రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

## మోడీ నాయకత్వం దేశానికి శ్రీ రామరక్ష

### బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తు దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజపి సర్కార్ మరో సారి కేంద్రంలోకి రావాలని దేశ ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అందులో భాగంగా ప్రతి ఒక్క బాజపా కార్యకర్త పార్టీ అభ్యర్థుల విజయం కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సీనియర్ బిజెపి నాయకులు, సౌత్‌సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి సూచించారు. మంగళవారం నగరంలోని ఎల్‌బిస్టేడియంలో జరిగిన బూత్ స్థాయి కార్యకర్తల విజయ సంకల్ప బహిరంగ సభ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వనస్థలిపురం బూత్ నెంబర్ 330 లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జక్కిడి ప్రభాకర్‌రెడ్డి పాల్గొని బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం దర్మం కోసం మరోసారి బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రావాల్సిన చారిత్రక అవసరం ఎంతైనా ఉందన్నారు.

## మెరుగు శ్రీనివాస్‌కు సత్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్:గాంధీనగర్ డివిజన్ అరుంధతి నగర్ బస్తీ అధ్యక్షుడిగా ఆరోసారి ఎన్నికైన మెరుగు శ్రీనివాస్ యాదవ్ లో ఘనంగా సత్కరించారు. తెలంగాణ జన సమితి గాంధీ నగర్ డివిజన్ అధ్యక్షుడు జి రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య ముఖ్యఅతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ స్థానికంగా ప్రజలకు సేవ చేస్తే సరైన గుర్తింపు ఎల్లప్పుడూ ఉంటుందనడానికి మెరుగు శ్రీనివాస్ యాదవ్ ఆరోసారి ఎన్నిక కావడమే నిదర్శనం అని అన్నారు. బస్తీ వాసులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పలు సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సేవలందిస్తున్న మెరుగు శ్రీనివాస్ యాదవ్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నగర కార్యదర్శి వున్ రెడ్డి జయపాల్ రెడ్డి, నాయకులు వులిపాటి సుధాకర్, వెంకటయ్య, సంపత్ కుమార్, కే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కాప్రా, మేజర్ న్యూస్.. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని కృాఎష్ణానగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, కాలనీ ఉపాధ్యక్షులు అంజయ్య గౌడ్, సెక్రటరీ మల్లారెడ్డి, పల్లె శ్రీనివాస్ రెడ్డి, రాజు, చారి, బాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణాన్ని కమనీయంగా మార్చిన ఘనత కెసిఆర్‌కు దక్కుతుంది

## కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సూచనల మేరకు కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ మంగళవారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ డెవలప్మెంట్ కార్యాలయంలో 8 మందికి చెక్కులను అందజేసిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. గతంలో పేదల ఇండ్లలో అమ్మాయిలు పెండ్లి అంటే పెద్దలకు భారంగా ఉండేదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన అనుభవంతో పేదల ఇంట్లో పెండ్లి అంటే పండగల ఉండాలని ఈ పథకాన్ని ప్రవేశపెట్టాడని చెప్పారు. నాటినుండి ప్రతి పేద తల్లిదండ్రులకు అమ్మాయిలు భారం కాకుండా, వారిని అదృ్ఎష్ట లక్ష్మలుగా భావిస్తున్నారని అన్నారు. డివిజన్లో ఎమ్మెల్యే చొరవతో కుల, మతాలకు అతీతంగా కళ్యాణ చెక్కులను అందజేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు గట్టు హిమబిందు, హేమా వర్ష, షకీరా, రెహనా బేగం, ఆస్మా బేగం, సానియా బేగం, అయేషా సీమ, సానియా బేగం, నాయకులు మహేష్, జాకీ, మన్సూర్ ,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలను రద్దుచేసి ... బ్యాలెట్ పేపర్‌ను పునరుద్ధరించాలి

- ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన
- చిదంబరం ఎంపీ, వి సి కె పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ తోల్ తిరుమవళ్ళవన్ డిమాండ్.

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడుకోవడానికి ఈవీఎంలను రద్దు చేసి, బ్యాలెట్ పేపరును పునరుద్ధరించాలని ఎంపి, విసికె పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ తొల్ తిరుమవళవన్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో చిదంబరం లోక్సభ సభ్యులుగా ఉన్న ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, రాజ్యాంగం బిజెపి పాలనలో ప్రమాదంలో పడ్డాయని అన్నారు. బిజెపి ఈవిఎం లను దుర్వినియోగం చేస్తుందని... కనీసం వివి ప్యాట్లను వందశాతం లెక్కించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న సిఎఎను రద్దు చేయాలని అన్నారు. బిజెపిని ఓడించడానికి తెలంగాణ రాష్ట్రంలో విసికె పార్టీ



పోటీ చేస్తుందని, సికింద్రాబాద్, మల్కాజ్గిరి, నాగర్ కర్నూల్ నియోజకవర్గాల అభ్యర్థులను ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. సికింద్రా బాద్ నుంచి తెలంగాణ శ్యామ్, మల్కాజ్గిరి నుంచి మంచింటి అంజనేయులు, నాగర్ కర్నూల్ నుంచి భారతి విసికె పార్టీ తరఫున పోటీ చేయనున్నట్లు ప్రకటించారు.

# బలమైన సంకల్పం పట్టుదల కలిగిన నాయకుడు రేవంత్‌రెడ్డి

- మిత్రులతో పాటు శత్రువులు కూడా అభిమానించే నాయకుడు
- అభివృద్ధితో పాటు లోపాలను సరిచేసుకుంటూ ముందుకు సాగాలి
- ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- సామాజిక వేత్త, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు పెంటపాటి కృష్ణాదిశేషు



వనస్థలిపురం,మేజర్ న్యూస్ః ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టుదల క్రమశిక్షణతో పాటు ఏదైనా సాధించాలనే బలమైన సంకల్పం పట్టుదల కల్గిన నాయకుడు అని, అదే సమయంలో తనను కష్టకాలంలో ఆదుకున్న వారిని తన వెంట ఉన్నావారిని తనను నమ్ముకునన వారిని ఆదరించడం లాంటి సుగుణాలు కల్గిన గొప్ప నాయకులు అని సామాజిక వేత్త, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు పెంటపాటి కృష్ణాదిశేషు తెలిపారు. మిత్రులతోమ పాటు శత్రువులుయ కూడా అభిమానించే నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని అభివృద్ధితో పాటు లోపాలను సరిచేసుకుంటు ముందుకు సాగాలని ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన ఆకాంక్షించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తవుతున్న సందర్భంగా పెంటపాటి తన అభిప్రాయాలను సూర్యకు వివరించారు. తంతే బూరెల బుట్టలో పడతారన్న సామెత ప్రకారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విషయంలో నిజమైందని, ఆ క్రమంలోనే జరిగిన పరిణామం తనకు త నను నమ్ముకున్న వారికి ఇప్పుడు అధికారంలో ఉన్న వారికి సైతం ఏ మాత్రం కలలో కూడా ఊహించలేకపోవచ్చని, ఇప్పటికి తలపండిన రాజకీయ విశ్లేషకులకు సైతం ఏమాత్రం అర్థం కాని విషయమన్నారు. సమయ స్పూర్తితో దూసుకుపోతు అందిని ప్రతి అవకాశాన్ని తనకు అనుకూలంగా మార్చుకోగలిగిన వ్యక్తి సమస్యల పట్ల చక్కని అవగాహన జ్ఞాపక శక్తి కల్గిన నాయకులు రేవంత్ అన్నారు. మైదనాంలోకి దిగిన తర్వాత గెలుపు లక్ష్యంగా పోరాడే స్వభావం కల్గిన ధీశాలి గుండు ధైర్యం గల్లిన వ్యక్తి రే వంత్ అని కొనియాడారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టి వంద రోజులు పూర్తి అయ్యే లోపల ఇచ్చిన హామీలు నెరవేర్చాలి అన్న నిర్ణయంతో ఒకటి తరువాత ఒకటి చేస్తుండడం ప్రజల్లో నమ్మకం తీసుకురావడం గొప్ప పరిణామం అని వివరించారు. తన లక్ష్యం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలనే తపనతో ప్రజల అవసరాలు తీరుస్తు వినూత్నంగా పరిపాలించాలనే ఆశయంతో ముందుకు వెలుతున్న తీరు అభినందనీయమని పెంటపాటి కొనియాడారు. ముఖ్యంత్రి రేవంత్‌రెడ్డి తనకున్న లోపాలను తెలుసుకోవడం సరిచేసుకోవడం కూడా అంతే అవసరమన్నారు. ప్రధాని మోదీ ఇటీవల రాస్ట్రానికి వచ్చినపుడు దేశానికి పెద్దన్నగా సంబోదించి అందరి మన్ననలు చూరగొన్న రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి సంబందించిన వరకు ముఖ్యమంత్రి పెద్దన్న అవుతారని అటువంటపుడు వారు మాట్లాడే తీరు భాష పరిపాలన విధానం ప్రజలకు మేలు జరిగేదిగా ఆమోదయోగ్యంగా ఉండాలని సూచించారు. అప్పులు చేసినా ప్రయోజనంతో పాటు ఆ అప్పులను తీర్చుకోగలిగే స్థాయిలో చూసుకోవాలని, గతంలో రోశయ్య ఆర్ధిక మంత్రిగా పెద్దగా అప్పులు చేయకపోయినా ఎక్కడ అభివృద్ధి ఆగలేదని, అదే విధంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధితో పాటు మిగులు బడ్జెట్ తో ఉందని వార్తలు వస్తున్నాయని, అలానే మెజారిటీగా ఉన్న హిందువుల మనోభావాలను, విశ్వాసాన్ని చూసినపుడు హిందూ సంప్రదాయాలు, కట్టుబాట్లు, దేవాలయాల పట్ల హిందూత్వానికి ఎటువంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా వృద్యాప్యంలో ఉన్న వారికి చేదోడు చేయూత లేని వారి పట్ల మహిళలతో పాటు పురుషులకు కూడా ప్రయాణ సదుపాయం, ఆసుపత్రులలో వైద్యం, బధ్రత పరంగా, న్యాయ పరంగా తగిన వసతులు కల్పించాలన్నారు. తీర్ధ యాత్రలకు వెళ్లడం లాంటి సదుపాయాలు కల్పిస్తే పిల్లలపై భారం పడదని, కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు పెరుగుతాయని ఈ సందర్భంగా కృష్ణాదిశేషు కాంగ్రెస్ ప్రభుత్వ వంద రోజుల పాలనపై తన అభిప్రాయలను వ్యక్తం చేశారు.

# ప్రకృతి నుంచి ప్రేరణ పొందండి

### గీతం ఆతిథ్య ఉపన్యాసంలో సూచించిన విశిష్ట భౌతిక శాస్త్ర ఆచార్యుడు ప్రొఫెసర్ బీవీఆర్ టాటా



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి :ఏ పరిశోధన కైనా ప్రకృ్ఎతే మూలమని,దాని నుంచి ప్రేరణ పొంది ,వాటికి ప్రయోగశాలలో ఆచరణాత్మకంగారుజువు చేయాలని భౌతిక శాస్త్ర విశిష్ట ఆచార్యుడుప్రొఫెసర్ బీవీఆర్ టాటా సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సెన్స్ లోని భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'ఫొటోనిక్ స్పటికాల నమూనాల ఘర్షణ: భౌతికశాస్త్రం,సెన్సింగ్ అప్లికేషన్స్' అనే అంశంపై మంగళవారం ఆయన అతిథ్య ఉపన్యాసం చేశారు. కొల్లాయిడల్ క్రిస్టల్ టెంప్లేట్లు మూడు కోణాలలో నానోమీటర్ నుంచి సబ్ మైక్రో మీటర్ లక్షణాలతో ఆవర్తనాలను నిర్మించడానికి బహుముఖ సింథటిక్ సాంకేతికగా మారుతుందన్నారు. ఈ సాంకేతికత విభిన్న పరిమాణాలు, స్వరూపాలు, కూర్పులతో పోరస్ పదార్థాల సంశ్లేషణను అనుమతించడమే గాక, వివిధ సెన్సింగ్ అప్లికేషన్లకు దారితీస్తుందని చెప్పారు. ఎలక్ట్రాన్ ల కంటే ప్రోటాన్ లను ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, ప్రోటాన్ లు పరమాణువులతో ఢీకొనే అవకాశం ఉందని, తత్ఫలితంగా ఎక్స్- కిరణాలు విడుదలవుతాయన్నారు. ఇది భవిష్యత్తులో మరింత ప్రత్యేకమైన పదార్థాలు,అప్లికేషన్ల అభివృ్ఎద్ధికి బాటలు వేస్తుందని చెప్పారు. అధ్యాపకులు, విద్యార్థుల ప్రశ్నలకు జవాబులివ్వ డంతో ఈ కార్యక్రమం ముగిసింది. భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి. విశ్వం అతిథికి జ్ఞాపికను అందజేసి. కృ్ఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఉపన్యాసం భౌతికశాస్త్రంలో అత్యాధునిక పరిజ్ఞానం, దాని అనువర్తనాలపై లోతైన అవగాహనను ఏర్పరచింది.

# ఘనంగా పున్న నిర్మల జన్మదిన వేడుకలు



ఎల్బీనగర్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీతోనే అభివృ్ఎద్ధి సాధ్యమని రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆర్కేపురం డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ అభ్యర్థి వున్న నిర్మలగణేష్ నేత పేర్కొన్నారు. ఆర్కే పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆర్కే పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వున్నా గణేష్ ఆధ్వర్యంలో వున్న నిర్మల గణేష్ జన్మదిన వేడుకలు ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు చీరలను, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ సభ్యుడు దీప భాస్కర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నిర్మలను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి మధుసూదన్ రావు, తలాటి రమేష్ నేత, నల్లంకి ధనరాజ్ గౌడ్, జెల్లా జగన్నాథం, గడ్డం లక్ష్మీనారాయణ, కౌకుంట్ల రవితేజ, దుర్గాప్రసాద్, మహేందర్, సాయి, బండి గోపాలరావు, రమేష్ దోర్నాల చంద్రమౌళి, సందీప్, రేణుక, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంలో ఇన్స్‌పెక్టర్ ప్రత్యేక పూజలు




ఎల్బీనగర్, మేజర్ న్యూస్: కొత్తపేట న్యూ మారుతి నగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయంలో చైతన్యపురి నూతన ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మంగళవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం అర్చకులు ఇన్స్పెక్టర్కు ఆశీర్వచనం చేశారు. దేవాలయం నిర్వాహకులు ఇన్స్పెక్టర్ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మురళీధర్ రావు, కె. మల్లేశం, ఎన్. కామేశ్వరరావు, పి. గోపాలకృ్ఎష్ణ మూర్తి, కె. కృ్ఎష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాండ్ క్వీన్స్ లీడర్‌షిప్ అవార్డ్స్ 2024 - 48 మంది మహిళలకు సత్కారం



హైదరాబాద్, 12 మార్చి 2024: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొనిలయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ యువ, జిల్లా 320ఏ ప్రతిష్టాత్మకమైన 'గ్రాండ్‌క్వీన్స్ లీడర్‌షిప్ అవార్డ్స్ 2024' వేడుకలను గచ్చిబౌలిలోని క్లబ్ బొటానికాలో నిర్వహించింది. ఇది ఐదో సీజన్. ఈ ఈవెంట్‌ను సెలబ్రేషన్ మేకర్స్ ఆర్గనైజ్ చేశారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ మద్దతు ఇచ్చింది. ఈ వేడుకలలో నలభై ఎనిమిది మంది మహిళలను సత్కరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగాడాక్టర్ మీర్ నవాబ్ నాసిర్ అలీ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అవార్డుల కన్వీనర్, వ్యవస్థాపకుడు డాక్టర్ సౌరభ్ సురేఖ, సహ వ్యవస్థాపకురాలురూపా సురేఖ మాట్లాడుతూ గ్రాండ్‌క్వీన్స్ క్లబ్ ఈ కాన్సెప్ట్‌పై ఏడు సంవత్సరాలుగా పని చేస్తున్నట్లు తెలిపారు. మహిళా అచీవర్స్, లీడర్స్ తో అద్భుతమైన సంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ అవార్డుల కోసం 108 రంగాల నుంచి నామినేషన్లు ఆహ్వానించామని చెప్పారు. ఇది 5వ సంవత్సరంలో ఉందన్నారు. ఈ అవార్డులు 2020లో హైదరాబాద్‌లో ప్రారంభమయ్యాయని తెలిపారు. అప్పటి నుంచి భారతదేశం మొత్తం పర్యటిస్తోందన్నారు. గ్రాండ్ క్వీన్స్ కోల్‌కతా,భువనేశ్వర్, పాట్నా, అజ్మీర్ ఎడిషన్‌లు ఈ నెలలోనే జరగనున్నా యన్నారు. ఈ అవార్డు బంగ్లాదేశ్, యూఏఈ, యూఎస్ఏ, సింగపూర్, బెల్జియం తదితర దేశాల నుంచి విజేత లను కలిగి ఉందన్నారు. గ్రాండ్‌క్వీన్స్ క్లబ్ అనేది వర్కింగ్ ఉమెన్ ఫోరమ్ అన్నారు. వివిధ రంగాలు, వివిధ వయో సమూహంతో కూడిన్ నెట్వర్క్ అన్నారు. ఒకరికొకరు సహకరించుకోవడం, వృాఎద్ధి చెందడం లక్ష్యమన్నారు. గ్రండ్ క్వీన్స్ మధ్య సహకారాన్ని పెంచడానికి గ్రాండ్ క్వీన్స్ కాన్ఫ్లుయెన్స్, గ్రాండ్ క్వీన్స్ టాలెంట్ వాక్, గ్రాండ్ హోమ్ చెఫ్ ఇండియా తదితర కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. చేనేతను ప్రోత్సహించడానికి డాక్టర్ సౌరభ్ సురేఖా 'చర్ఖా ఫౌండేషన్' భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 15 మంది గ్రాండ్‌క్వీన్స్ చేనేత చీరలు ధరించారు. వీరంతా గ్రేస్‌ఫుల్ ర్యాంప్ వాక్ నిర్వహించారు. సారీ వాక్‌కు సెలబ్రిటీ ఫ్యాషన్ డైరెక్టర్ శ్రీకాంత్ గతాల కొరియోగ్రాఫ్ చేశారు. బ్యూటీ పార్ట్‌నర్‌గా ఆర్జే స్పెండర్ బ్యూటీ అకాడమీ ఉంది. గ్రాండ్‌క్వీన్స్ కమ్యూనిటీ ఇప్పుడు హైదరాబాద్‌లోనే 200 పైగా గ్రాండ్‌క్వీన్‌లను కలిగి ఉంది. వీరిలో తొమ్మిది మంది గ్రాండ్‌క్వీన్‌లను షార్ట్‌లిస్ట్ చేశారు. ఈ తొమ్మిది మంది గ్రాండ్‌క్వీన్స్ 'క్వీన్ ఆఫ్ గ్రాండ్‌క్వీన్స్' అనే ప్రత్యేక టైటిల్ కోసం ఎంపిక ప్రక్రియ తర్వాత షార్ట్‌లిస్ట్ చేయబడ్డారు. 'క్వీన్ ఆఫ్ గ్రాండ్‌క్వీన్స్'.. అనికా ఖరా, ఛాయా శర్మ, కృాఎతిక శర్మ, ప్రవీణ్ నాయుడు తోట, డాక్టర్ సుధా జైన్,శిప్రా గాంధీ, డాక్టర్ తులసి కేబీ, పల్లవి వాలియా రాజ్, టీనా సిక్వేరా ఉన్మారు. 48 అవార్డు గ్రహీతల జాబితా క్రింద్ ఉంది. విజేతలు యంగ్‌స్టార్ నాలుగు కేటగిరీలుగా ఉన్నాయి. కెరీర్/పనిని ఇప్పుడే ప్రారంభించిన వారు 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు, 25-35 సంవత్సరాల వయస్సు గల టార్చ్ బేరర్, వీరు డొమైన్‌లో కనీసం 3 నుంచి 7 సంవత్సరాలు ఉన్నవారు, నాయకులు 35 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉంటారు, వీరు డొమైన్‌లో కనీసం 10 నుంచి 15 సంవత్సరాలు ఉన్నవారు, మైలురాళ్లను సాధించిన వారు. స్టాల్‌వార్ట్‌లు 50 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు, వీరు డొమైన్‌లో కనీసం 25 సంవత్సరాలు ఉన్మవారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి లయన్ హరినారాయణ్ భట్టాడ్, జిల్లా గవర్నర్, లయన్స్ డిస్ట్రిక్ట్ 320ఏ, లయన్ సీఏ ఎంకే పురోహిత్, లయన్స్ ఇంటర్నేషనల్ జీఎంటీ కోఆర్డినేటర్, ఎండీ 320, డాక్టర్ ప్రీతి రెడ్డి జీ, కన్సల్టెంట్ ఫెర్టిలిటీ, రెయిన్‌బో హాస్పిటల్, లయన్ సురేష్ జగ్నాని (జీఎల్టీ కోఆర్డినేటర్, 320ఏ), మోటివేషనల్ స్పీకర్ దర్పణ్ వాసుదేవ్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. యశ్వంత్ అగర్వాల్, డైరెక్టర్ - కాన్సెప్ట్ ఆంబియన్స్, డాక్టర్ ఎస్.రవీందర్, డాక్టర్ ఆశిష్ చౌహాన్, విశేష్ సిన్హా, వందనా షెటే, ఎంఎస్ ఆంచల్ అగర్వాల్, డాక్టర్ జియా హస్మ తదితరులు పాల్గొన్నారు.

# కళాసారథి గుదిబండి వెంకట రెడ్డి



ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్ న్యూస్: 1942 ఏప్రిల్ 2న కుందేరు, కృాఎష్ణాజిల్లాలో గుదిబండి వెంకటరెడ్డి జన్మించారు. 1962లో సర్వీస్ కమీషన్ ద్వారా సచివాలయంలో చేరి 38 సంవత్సరాలు వివిధ హోదాలలో పని చేసి 2000 ఏప్రిల్లో ప్రభుత్వ ఉప కార్యదర్శిగా రిటైర్ అయ్యారు. 31-4-1960 శ్రీమతి. భవానితో వివాహం అయ్యింది. ఈ సంవత్సరంలో వెంకటరెడ్డి సాంస్కృాఎతిక రంగంలో ప్రవేశించి 60 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. ఎవరు దొంగ,పైడిరాజు, అలెగ్జాండర్,విశ్వనాధనాయకుడుతదితర నాటకాలలో తోట ఉద్యోగులతో నటించి, నటింపచేశారు. 42 మంది సహ ఉద్యోగులకు సచివాలయ నగర్లో ఇళ్ల స్థలాలు ఇప్పించారు. సచివాలయంలో పని చేస్తున్న ఇద్దరికీ కులాన్తర వివాహాలు జరిపించారు. 1995 నుండి 2009 వరకు ఆరాధన సంస్థకు అధ్యక్షులుగా వ్యవహరించారు. 2002లో జి.వి.ఆర్. కల్చరల్ ఫౌండేషన్ స్థాపించారు. జంట నగరాలలోనే కాకుండా విజయవాడ, గుంటూరు, ఏలూరు,రాజమండ్రి, నెల్లూరు, విశాఖపట్నం,సంగారెడ్డి పట్టణాలలో కూడా సాహితీ, సాంస్కృాఎతిక కార్యక్రమాలు నిర్వహించారు. గత 13 సంవత్సరాలుగా సాహితీ కిరణం మాసపత్రిక గౌరవ సంపాదన చేస్తున్నారు. వీరి కళాసేవను గుర్తించి కళా సారథి,కళావశిష్ఠ,కళాతేజ, కళామైత్రేయ బిరుదులతో సత్కారిం చారు. పలువురు కళాకారులను రంగస్థలానికి, టి.వి.రంగానికి పరిచయం చేశారు. వినూత్న విలక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ పెన్షన్ నుంచి కొంత మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తున్న మానవతావాది గుదిబండి. చక్కని భావకుడు, కళారాధకుడు,మృాఎదుత్వం, లాలిత్యం కలగలిపి ఆప్తమిత్రుడు. 2011వ సంవత్సరం పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాల యం సాంస్కృాఎతిక రంగానికి నూతనముగా ప్రవేశపెట్టిన కీర్తి పురస్కారం నిర్వాహకునిగా స్వీకరిం చారు. పద్మవిభూషణ్, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత డా అక్కినేని నాగేశ్వరరావు గారి జన్మదినోత్సవాన్ని 2004 సంవత్సరం నుండి వారు పరమపదించే వరకు, ప్రతీ యేటా స్వర్ణకంకణ ప్రదాన సత్కారాలతో కార్యక్రమం నిర్వహించారు అక్కినేని గారు పరమాపదించిన తరువాత ప్రతి సంవత్సరం సెప్టెంబర్లో 5 గురికి ఒక్కొక్కరికి 5000/-రూపాయల నగదు బహుమానం అందిస్తున్నారు.

# మహిళలు మానసిక ఆరోగ్యంపై మాట్లాడడం ప్రారంభించాలి, దాచుకోవడం తప్పు మానసిక వైద్య నిపుణులు

## మహిళలో మానసిక ఆరోగ్య సంబంధిత సమస్యలపై ఆమీర్ పేట మెట్రో స్టేషన్‌లో ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించిన ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మహిళలలో మానసిక ఆరోగ్య సమస్యలపై ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్ పేట అమీర్ పేట మెట్రో స్టేషన్ లో ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. మహిళలలో నానాటికీ పెరుగుతున్న ఒత్తిడి తో పాటూ వారు తమ మానసిక ఆరోగ్య సమస్యను బయటకి చెప్పుకోవడానికి సంకోచపడే పరిస్థితులలో వారికి మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిపించడానికి ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ చేపట్టిన అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఈ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, కౌన్సిలింగ్ సెషన్స్, మానసిక ఆరోగ్యంపై అవగాహన కలపించే కరపత్రాల పంపిణీ వంటి పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డా. నితిన్ కొండావురం, సైక్రియాటిస్టు, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వారు మాట్లాడుతూ మానసిక ఆరోగ్య సమస్యలపై మనసు విప్పి మాట్లాడడం ఎంతో అవసరమని అన్నారు. ఇతర ఆరోగ్య సమస్యలలాగే మానసిక ఆరోగ్య సమస్యలు కూడా చికిత్సతో నయం అవుతాయని వీటి గురంచి మాట్లాడడం తప్పేమీ కాదని అవసరమైన సందర్భాలలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. మానసిక ఆరోగ్యంపై ఉన్న పలు ఆపోహలను ప్రక్కన పెట్టి దాని గురించి మాట్లాడుకోవడం చేయాలని అన్నారు. ఒత్తిడితో పెరిగే మానసిక ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని చెప్పారు. ఈ క్యాంపులో భాగంగా వైద్యులు షుమారు 40 మంది కి పైగా రోగులకు పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు చేశారు. భవిష్యత్తులో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ నిర్వహించే కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు విజ్ఞప్తి చేశారు.

# ప్రతినిత్యం ప్రజా సంక్షేమం కోసమే కృషి

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజాక్షేత్రంలో ఉండి ప్రతినిత్యం ప్రజా సంక్షేమం కోసం కృాఎషి చేస్తానని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. అదే విధంగా వివిధ శుభాకార్యాలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# హెచ్ హెచ్‌ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణ పేదలకు ఉచిత ఆరోగ్య సేవలు



హైదరాబాద్, మార్చి 12, 2024: హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ (హెచ్ హెచ్ ఎఫ్) ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలోని మురికివాడల్లో ఉన్న పట్టణ పేదలకు ఉచితంగా ఆరోగ్య సంరక్షణ అందించారు. వందకు పైగా అర్బన్ మురికివాడలు, పదిహేడు గ్రామాల్లోని సుమారు ఎనిమిది లక్షల మంది పట్టణ పేదలకు ఈ సేవలు అందాయి. హైదరాబాద్ నగర జనాభాలో ముస్లిం మైనారిటీలు 43 శాతం ఉన్నారు. వీరిలో 60 శాతం మంది బలహీన వర్గాలకు చెందినవారు. ఎనిమిది లక్షల పేద రోగులకు ఉచిత ఆరోగ్య సంరక్షణ అందించడం ద్వారా హెచ్ హెచ్ ఎఫ్ ఇందులో 30 శాతాన్ని కవర్ చేసింది. ఈ లబ్ధిదారులు పేదరికం, అసమానతలను అంతం చేయడానికి యూఎన్ ద్వారా స్ట్రాటజిక్ డెవలప్‌మెంట్ గోల్స్ వ్యూహాత్మక అభివృాఎద్ధి లక్ష్యాలకు (ఎస్డీజీ) ఇది గణనీయంగా దోహదపడింది. రంజాన్ పురస్కరించుకొని హెచ్ హెచ్ ఎఫ్ వార్షిక నివేదికను తమిళనాడులోని ప్రముఖ ఇస్లామిక్ విశ్వవిద్యాలయం జామియా దారుస్సలాం ఊమరాబాద్ హెడ్ - డాక్టర్ అబ్దుల్లా జోలం మదానీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సంక్షేమానికి ఇస్లాం పెద్దపీట వేస్తోందన్నారు. మంచి పని చేస్తున్న ప్రజా సంఘాలు మతాలకు అతీతంగా కృాఎషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్‌కు చెందిన ముజ్తబా హసన్ అస్కారీ మాట్లాడుతూ హైదరాబాద్ వందల కోట్ల జకాత్ అందుకుంటుందన్నారు. కానీ అది ప్రజల జీవితాలను మార్చలేకపోతుందన్నారు. పేదలను పేదరికం నుంచి బయిటకు తీసుకురావడం లేదన్నారు. చిత్తశుద్ధితో పాటు పారదర్శకంగా చేసినప్పుడే ఛారిటీ ఒక మార్పును తీసుకు వస్తుందన్నారు. ఇంపాక్ట్ రీచ్ 2023 - 24- స్థూల రసీదులు/విరాళాలు రూ. 16.35 కోట్లు (2023-24)- సుమారు 7.94 లక్షల మంది లబ్ధిదారులు, ఉచిత ఆరోగ్య సంరక్షణ, ఇతర సంబంధిత సామాజిక సేవలను పొందారు (2023-24)- మా వివిధ ఉచిత సేవల ఖాతాలో లబ్ధిదారుల నికర పొదుపులు రూ. 66.22 కోట్లు (ఖర్చులు ఆదా చేయబడ్డాయి).- ఇప్పటి వరకు బలహీన వర్గాల పిల్లలకు 155 పీడియాట్రిక్ కార్డియాక్ సర్జరీలను స్పాన్సర్ చే శాం ఆసుపత్రుల్లో 22వే పేద రోగుల బిల్లులు పాక్షికంగా లేదా పూర్తిగా పరిష్కరించాం- 100 ప్లస్ అర్బన్ స్లమ్స్‌లో 12 ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ ఐదు లక్షల మంది పేద రోగులకు సేవలు అందించింది- ప్రభుత్వ ఆసుపత్రుల్లో 13 హెల్ప్ డెస్క్‌లు రెండు లక్షలకు పైగా పేద రోగులకు జీరో కాస్ట్ చికిత్సలను అందించాం- మా డయాలసిస్ సెంటర్ నుంచి 9500 ఉచిత డయాలసిస్ సెషన్లు జరిగాయి.- మహేశ్వరం మండలంలోని 11 గ్రామాలలో 17 వేల మందికి పైగా రోగులకు ఉచిత ప్రాథమిక చికిత్స అందించబడింది.- తెలంగాణలోని అన్ని జిల్లాల్లోని 1.5 లక్షల మంది విద్యార్థులను కవర్ చేసే 204 పాఠశాలలకు రౌండ్ ది క్లాక్ ఆరోగ్య సేవలు అందించబడ్డాయి.- 17.5కే పోలీసులను కవర్ చేసే హైదరాబాద్ సిటీ పోలీసుల కోసం అతిపెద్ద దాని రకమైన హెల్త్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లో ఒకటి నిర్వహించబడింది.




కాప్రా, మేజర్ న్యూస్.. చర్లపల్లి రైల్వే టెర్మినల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి , దేవేందర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు లక్ష్మణ్ గౌడ్, డి నాదం, కొమ్ము నర్సింగరావు, చల్లా ప్రభాకర్, నాగమణి ,రైల్వే అధికారులు శ్రీనివాస్ , స్టేషన్ మేనేజర్ దిలీప్ కుమార్, ఏకే సిన్హా, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఎర్రకుంటపై జాయింట్ సర్వే

- మూడుగంటల పాటు పాయింట్ టు పాయింట్ సర్వే
- మ్యాప్స్ నిర్మాణాలు ఎర్రకుంట ఎఫ్‌టిఎల్‌లోనే
- ప్రాథమికంగా తేల్చిన అధికారులు
- త్వరలో హద్దురాళ్లు ఏర్పాటు









కుత్బుల్లాపూర్, మార్చి 12( మేజర్ న్యూస్): ప్రగతినగర్ లోని ఏకైక కుంటైన ఎర్రకుంట రక్షించేందుకు కలెక్టర్ గౌతమ్ చొరవ చూవుతున్నారు. ఎర్రకుంట పై బీజేపీ విశ్రమించని పోరాటం, పత్రికల్లో వస్తున్న వార్త కథనాలకు స్పందించిన కలెక్టర్ గౌతమ్ రెవెన్యూ, ఇరిగేషన్ జాయింట్ సర్వే కు ఆదేశించారు. ఫలితంగా మంగళవారం మేడ్చల్ డీఐ గంగాధర్, సర్వేయర్ సదానందం, ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్ , ఆర్ఐ కవితలు ఎర్రకుంట ఎఫ్ టి ఎల్ కో–ఆర్డినెట్ పాయింట్స్ ను ఫిక్స్ చేశారు. దాదాపు 3 గంటల పాటు పాయింట్ టు పాయింట్ సర్వే చేపట్టిన అధికారులు మొత్తానికి మ్యాప్స్ నిర్మాణ సంస్థ నిర్మించే నిర్మాణాలు పూర్తిగా ఎర్రకుంట పరిధిలోకె వస్తాయని ప్రాథమికంగా గుర్తించారు. త్వరలో జిల్లా కలెక్టర్ కు నివేదిక అందిస్తామని డీఐ గంగాధర్ పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలుంటాయని వారు పేర్కొన్నారు.. కాగా బిజీపి, మీడియా పోరాట ఫలితం, కలెక్టర్ చొరవ కారణంగా ఎర్రకుంట తన సజీవ రూపాన్ని సంతరిం చుకోనుంది..

## ఎస్‌టిపి పనులను త్వరతగతిన పూర్తి చేయలి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు ఖాజా కుంట చెరువు వద్ద నిర్మాణం అవుతున్న ఎస్ టి పి ప్లాంట్ పనులను పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్టిపి ప్లాంట్ల నిర్మాణం కొరకు నియోజకవర్గంలోని అనేక చోట్ల నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించామని తెలిపారు. అలాగే కాజా కుంట చెరువు ఎస్ టి పి ప్లాంట్ పనులకు సంబంధించి 390 కోట్లు నిధులు మంజూరు చేసి పనులు చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ సత్వరమే పనులు పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో జాప్యం జరుగుతోందని త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్లాంట్ ని అందు బాటులోకి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ.. డివిజన్ అధ్యక్షుడు సంతోష్ అధికారులు పాల్గొన్నారు.

## మౌలాలి దర్గా అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి

### జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : మౌలాలి హజ్రత్ కొహి మౌలాలి (ర.త) దర్గా భక్తుల సౌకర్యం కోసం చేపట్టిన వివిధ అభివృాఎద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కమిషనర్ ఎమ్మెల్సీ మీర్జా రియాజ్ ఉల్ హాసన్ ఎఫెంది తో పాటు ప్రాజెక్ట్ సి.ఇ దేవానంద్, ఎస్.ఈ రవీందర్ రాజు, జోనల్ కమిషనర్ లతో కలిసి కమిషనర్ దర్గా అభివృాఎద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... జిహెచ్ఎంసి ద్వారా దర్గా అభివృాఎద్ధి పనులను రెండు దశలో చేపట్టేందుకు చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ తెలిపారు. దర్గా కు వచ్చే భక్తుల కోసం దర్శనం ఇబ్బంది పడకుండా ఉండేందుకు మొదటి దశలో చేపట్టిన రిటైనింగ్ వాల్ తో పాటు రోడ్డు, మిడిల్ ల్యాండింగ్ వాహనాలను నిలిపేందుకు 1000 చదరవు మీటర్ల పార్కింగ్ పూర్తి చేశామని, రెండో దశలో రిటైనింగ్ వాల్ తో పాటుగా రోడ్డు నిర్మాణానికి పనులు చేపట్టినట్లు అట్టి పనులు 50 శాతం పూర్తయ్యాయని, మిగతా 50 శాతం అసంపూర్తి పనులను యుద్ధప్రతి పదికన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్టు కమిషనర్ వెల్లడించారు. కాంట్రాక్టర్ సగం పనులు చేసి నిలిపి వేశారని దర్గా నిర్వహణకు లు కమిషనర్ కు వివరించారు. . అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయించాలని ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు...

## చలో ఎల్బీ స్టేడియం కార్యక్రమానికి భారీగా తరలిన బీజేపీ బూత్ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: నగరంలో మంగళవారం జరిగిన బీజేపీ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి పార్టీ నేతలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. నగరంలోని ఎల్‌బీ స్టేడియంలో స్టేడియంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పాల్గొన్న ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ బీజేపీ సీనియర్ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్ పులిరామ్, బడుగు సతీష్, జ్యోతి, మల్లారెడ్డి, మహేష్, సత్యనారాయణ, భాను తేజ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో సౌందర్యం శిక్షణ విద్యలో విప్లవాత్మక మార్పులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: సౌందర్య పరిశ్రమలో గణనీయమైన అభివృాఎద్ధితో , అధిక–నాణ్యత సౌందర్య యంత్రాలు మరియు చర్మ సంరక్షణ ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన కాస్డెర్మా, హైదరాబాద్లో కొత్త క్లినిక్ మరియు శిక్షణా సంస్థతో తన విస్తరణను ప్రకటించింది. 2012లో ముంబైలో స్థాపించబడిన కాస్డెర్మా, భారతదేశవు అగ్ర చర్మవ్యాధి నివుణుల కోసం విశ్వసనీయ సరఫరాదారుగా గుర్తింపు పొందింది . దాని ఉత్పత్తులు మరియు సేవలకు నివుణులు అమిత ప్రాధాన్యతనిస్తుంటారనీ , శ్రేష్ఠత పట్ల కాస్డెర్మా యొక్క అంకితభావం ఉత్పత్తి తయారీకి మించి దాని సమగ్ర శిక్షణా అకాడమీ ద్వారా సౌందర్య రంగంలో ప్రతిభను పెంపొందించడానికి పనిచేస్తుందన్నారు. వైద్యులు మరియు వైద్యేతర నివుణులకు సాధికారత కల్పించడానికి ప్రసిద్ధి చెందిన ఈ అకాడమీ, భారతదేశం అంతటా సౌందర్య అభ్యాసాలను మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషించింది, చాలా మంది గ్రాడ్యుయేట్లు వారి కెరీర్పై దాని ప్రభావాన్ని ప్రశంసించారు.హైదరాబాదులో దీని ప్రారంభానికి సంగీత నేతృాఎత్వం వహించారు. విజయవంతమైన వెంచర్ల పోర్ట్ఫోలియోతో కలిగిన సంగీత , ప్రత్యేక పిల్లల కోసం పాఠశాల సైతం నిర్వహిస్తున్నారు. నటి మంచు లక్ష్మి తో కలిసి నిర్వాహకురాలు సంగీత మాట్లాడుతూ కాస్డెర్మాను హైదరాబాద్కు తీసుకురావడమనేది అధునాతన సౌందర్య పరిష్కారాలు మరియు విద్యను ఇక్కడ అందుబాటులో ఉంచడంలో నూతన అధ్యాయాన్ని నెలకొల్పింది అన్నారు . ఈ అభివృాఎద్ధి చెందుతున్న పరిశ్రమలో అవసరమైన నైపుణ్యాలతో నివుణులను సన్నద్ధం చేయడం ద్వారా అందం మరియు వెల్నెస్ సేవల్లో బెంచ్మార్క్ను నెలకొల్పాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము...అని అన్నారు. నటి మంచు లక్ష్మి మాట్లాడుతూ కాస్టేర్మ తో నగర సౌందర్య శిక్షణ విద్యలో మరింత ముందుకు పోవడం మంచి విషయం అని అన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం





దుండిగల్ మేజర్ న్యూస్ :దుందిగల్ మునిసిపాలిటీ కార్యాలయంలో పురపాలక చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అద్యక్షతన మంగళవారం సాధారణ సర్వ సభ్య సమావేశాన్ని కౌన్సిల్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుందిగల్ మున్సిపల్ అభివృాఎద్ధికి శక్తివంచన లేకుండా కృాఎషి చేస్తన్నామన్నారు. దుందిగల్ మునిసిపల్ ప్రాంతాన్ని కౌన్సిల్ సహకారంతో ఎంతో అభివృాఎద్ధి చేశామని మరింత అభివృాఎద్ధి చేయవలసిన అవసరం ఉందని అన్నారు. పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు కౌన్సిల్ సభ్యులతో పాటుగా ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎండా కాలం సందర్భంగా నీటి ఎద్దడి లేకుండా, ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని సూచించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ శ్రీనివాసులు, దుందిగల్ టిపిఓ సంజనలను కౌన్సిల్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, కమీషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, కుంటి అరుణ నాగరాజు, జక్కుల క్రిష్ణ యాదవ్, ఆనంద్ కుమార్, రమాదేవి, రాము గౌడ్, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, శివానురి నవనీత మల్లేష్, ఎల్లుగారి సత్యనారాయణ, భారత్ కుమార్, నర్సారెడ్డిగారి శ్రీనివాస్ రెడ్డి, పీసరి బాలమని క్రిష్ణ రెడ్డి, మౌనిక విష్ణు వర్ధన్ రెడ్డి, వనితా బుచ్చిరెడ్డి, మాదాస్ వెంకటేష్, అర్కల అనంత స్వామి ముదిరాజ్, కొర్ర శంకర్ నాయక్, జోస్ఫిన్ సుధాకర్ రెడ్డి, ఏ.ఈ.ప్రవీణ్, ఆర్.వో సునందా, మేనేజర్ నరసింహులు, టిపిఓ సంజన, మునిసిపల్, ఇరిగేషన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోమాతలను రక్షించుకోవాలి

## -గోమాతలను అక్రమంగా కబేళాలకు తరలిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలి





చేవెళ్ల, మేజర్న్యూస్(మార్చి 12) : పశువులను అక్రమంగా కబేళాలకు తరలిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చేగూరి బోజిరెడ్డి, గోరక్షదళ్ రాష్ట్ర సభ్యులు గొంగుపల్లి రాఘవ్జి గోమాత అన్నారు. అక్రమంగా పశువులను కబేళాలకు తరలిస్తున్న (టీఎస్12డీ1133)వాహనాన్ని విశ్వహిందూ పరిషత్, భజరంగ్దళ్ నాయకులు మంగళవారం చేవెళ్లలో అడ్డుకుని సీఐ లక్ష్మారెడ్డికి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి కోకాపేట్ శ్రీకృష్ణ గోశాలకు పశువులను తరలించినట్లు సీఐ తెలిపారు. ఈసందర్భంగా చేగూరి భోజిరెడ్డి మాట్లాడుతూ.... మానవజాతికి ఆరోగ్యకరమైన పాలను అందించే తల్లిలాంటి గోమాతలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. ప్రతి రోజు రాత్రి వేళల్లో పశువులను తరలిస్తున్నారని, పోలీసులు చెక్ ఏర్పాటు చేసి వాటిని రక్షించాలన్నారు. మూగజీవాలను అక్రమంగా తరలిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రంగారెడ్డి జిల్లా ధర్మప్రసార్ చిల్కూరి శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా మాజీ భజరంగ్దళ్ అధ్యక్షులు మద్దెల సురేందర్, సాయిరాంరెడ్డి, అత్తెల్లి రవీందర్రెడ్డి, మహేష్ తదితరులు ఉన్నారు.

# నకిలీ పోలీసును అరెస్టు చేసిన మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు






మాదాపూర్,మేజర్ న్యూస్ : సులభంగా డబ్బు సంపాదించడం కోసం ఓ వ్యక్తి ఏకంగా నకిలీ పోలీసు అవతారం ఎత్తాడు. క్రైమ్ ఇంటలిజెన్స్ డిపార్టుమెంట్ పేరుతో ఓ నకిలీ ఐడీ కార్డు తయారు చేసుకొని, మసాజ్ సెంటర్లలో పోలీసు నంటూ డబ్బులు వసూలు చేస్తున్నాడు. గతకొన్ని రోజులుగా హైటెక్ సిటీ పరిధిలో ఈ తరహా ఘటనలు చోటుచేసుకోవడంతో మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు నిఘా పెట్టారు. రాయదుర్గంలోని ఫార్చ్యూన్ అపార్టుమెంటులో 5వ ఫ్లోర్ లో స్టార్ వెల్నెస్ ఫ్యామిలీ సెలూన్ ఉంది. ఈ సెలూన్ యజమాని వద్దకు సోమవారం రాత్ర వచ్చిన ఓ వ్యక్తి తాను క్రైమ్ ఇంటలిజెన్స్ డిపార్టుమెంట్ పోలీసునంటూ బెదిరించాడు.సెలూన్ యజమాని వద్ద 10వేలు తీసుకొని వెళ్తుండగా మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడిని గుడిమల్కాపూర్ కు చెందిన సినిమాటోగ్రఫర్ గా పనిచేసే సాయికిరణ్ తేజగా గుర్తించారు. సులభంగా డబ్బు సంపాదించడం కోసం నకిలీ పోలీసు అవతారం ఎత్తి కొంతకాలంగా మసాజ్ సెంటర్లలో డబ్బులు వసూలు చేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు నిందితుడిని అరెస్టు చేసి 10వేల నగదు, ఓ బైక్ స్వాధీనం చేసుకుని రిమాండ్కు తరలించారు.




తెలంగాణా సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు అభినయ శ్రీనివాస్, యశ్పాల్ కోదారి శ్రీను, అంబటి వెంకన్న జలజ, బోడ చంద్రప్రకాష్, విద్యానందాచారి, వేములపుష్ప తదితరులు త్రి గారికి ఉద్యోగాల భద్రత, పి.ఆర్.సి. అమలు, వాహన సదుపాయాలు, బదిలీల పై వినతి పత్రం అందజేసారు మంత్రి జూపల్లి క్రి ష్ణా రావుకు. ఈ కార్య క్రమం రవీంద్రభారతి లో జరిగింది.:ముషీరాబాద్ / రవీంద్రభారతి మేజర్ న్యూస్

# మాదిగ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కందుల సాయినాథ్ మాదిగ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎస్సీ ల వర్గీకరణ పార్లమెంట్లో చట్టబద్ధత కల్పించడానికి సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు (టిఎంహెచ్డి) కందుల సాయి మాదిగ డిమాండ్ చేసారు. విలేకరుల సమావేశంలో కందుల సాయినాథ్ మాదిగ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం డా. బి.ఆర్. అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా దళితులకు రూ.12 లక్షలు ప్రతి కుటుంబానికి మాదిగ, మాదిగ ఉపకులాల నాలుగు మంత్రి పదవులను కేటాయించాలన్నారు. టిఎస్ సదాలక్ష్మి విగ్రహాన్ని ట్యాంకుబండ్ పై ఏర్పాటు చేసి జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని పేర్కొన్నారు. మాదిగ ఉపకులాల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాప అధ్యక్షులు కనకరాజు మాదిగ, జాతీయ అధ్యక్షులు బలరాం మాదిగ, అధ్యక్షులు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టే పద్మయ్య, మరియు రాష్ట్ర సభ్యులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా శంకరోల్ల సురేష్



హైదరాబాద్,మేజర్ న్యూస్:శేరిలింగంపల్లి నియోజకవర్గం మక్త మహబూబ్ పెట్ కు చెందిన శంకరోల్ల సురేష్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ చేతులమీదుగా తన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ ముదిరాజ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా తనను నియమించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి మరియు శేర్లింగంపల్లి ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ కు ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి మనోహర్ నాయుడు, రాజేష్, బాలరాజ్, దాసరి మామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వాచ్మెన్ ఇంట్లో చోరీ

## - 2 లక్షల 95 వేల నగదు... ఒక తులం బంగారం, డిగ్రీ సర్టిఫికెట్స్

## - కన్నీరు మున్నీరుగా విలపించిన తల్లిదండ్రులు





బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 12): నగరంలోని హస్తినాపురం ప్రధాన రహదారి పక్కన మంగళవారం తెల్లవారుజామున వాచ్మెన్ ఇంట్లో చోరీ.. మీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితురాలు వివరాల ప్రకారం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం జూరాల గ్రామానికి చెందిన గుండాల పద్మ, హనుమంతు దంపతులు రెండు సంవత్సరాల క్రితం బతుకుతెరువు కోసం హైదరాబాదు కు వచ్చారు. నగరంలోని హస్తినాపురంలో, బిల్డర్ శ్రీనివాస్, మోహన్ దగ్గర వాచ్మెన్ గా పనిచేస్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు 2.95 లక్షలు నగదు ఒక తులం బంగారం, మొబైల్ ఫోను తో పాటు కూతురు డిగ్రీ సర్టిఫికెట్లు దోచుకుని వెళ్లారు. వీరికి అశోక్ అఖిల్ అని ఇద్దరు పిల్లలుఉన్నారు. వీరు డిగ్రీ చదువుతున్నారు వారికి సంబంధించిన సర్టిఫికెట్లు కూడా దుండగులు ఎత్తుకెళ్లారు. దీనిపై బాధితురాలు మీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కూతురు పెళ్లి కోసం కష్టపడి దాచుకున్న నగదు పోవడంతో, భార్యాభర్తలు కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు. మీర్పేట్ పోలీసులు సిసి పుటేజి

# పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

▶▶ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ▶▶ సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఈరవత్రి అనిల్ కుమార్ లకు ధన్యవాదాలు

▶▶ చేనేత దినోత్సవ వ్యవస్థాపకులు, వరల్డ్ వీవర్స్ ఫోరం అధ్యక్షులు ▶▶ ఎర్రమాద వెంకన్న నేత

హైదరాబాద్, మేజర్ న్యూస్:పద్మశాలీల సంక్షేమం మరియు అభివృఎద్ధి కొరకు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై చేనేత దినోత్సవ వ్యవస్థాపకులు, వరల్డ్ వీవర్స్ ఫోరం అధ్యక్షులు ఎర్ర మాద వెంకన్న నేత హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు ఉన్న కార్పొరేషన్లు కేవలం చేనేత ఆధారంగా ఉన్న పద్మశాలి, చేనేత కుటుంబాలకి మాత్రమే అందుబాటులో ఉండేవి. పద్మశాలి జనాభాలో అత్యధిక శాతం వృాఎత్తి వెలువల ఉన్నారు. వారి సంక్షేమం మరియు అభివృాఎద్ధి కోసం పలు చర్యలు తీసుకోవలసిందిగా గత ప్రభుత్వాలను అభ్యర్థిస్తూ వచ్చాం. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం వృాఎత్తి వెలుపల ఉన్న పద్మశాలీల ఆర్థిక మరియు సామాజిక అభివృాఎద్ధి కొరకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం. ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 20 లక్షల మంది పద్మశాలీలకు ఒక భరోసాగా పని చేస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నాము. పద్మశాలి కార్పొరేషన్ పద్మశాలి కుల బంధువులకి మరియు ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తూ పద్మశాలి సమాజంలో అత్యంత వెనుకబడిన వారికి వెన్నుదన్నుగా నిలవాలని ఆశిస్తున్నాము. పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సహకరించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు మాజీ విప్ ఈరవత్రి కుమార్ లకు ధన్యవాదాలు తెలిపారు.



# మున్నూరు కాపు సంఘాన్ని కార్పొరేషన్‌లో చేర్చడం పట్ల హర్షం

▶▶ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మల్కాజ్‌గిరి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు గుండా నిరంజన్...

▶▶ ఎన్నో ఏళ్ల కల నెరవేరడం పట్ల మున్నూరు కాపు సంఘం సంతోషం...

▶▶ అన్ని కుల సంఘాలకు సమన్యాయం... కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మున్నూరు కావు సంఘాన్ని కార్పొరేషన్ లో చేర్చడం పట్ల మల్కాజిగిరి మున్నూరు కావు సంఘం అధ్యక్షులు గుండా నిరంజన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుండా నిరంజన్ మాట్లాడుతూ... ఎన్నో ఏళ్ల కల మున్నూరు కావు సంఘాన్ని కార్పొరేషన్ లో చేర్చడం అని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ కళ నెరవేర లేకపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మున్నూరు కావు సంఘాన్ని కార్పొరేషన్ లో చేరుస్తున్నారని ప్రకటించడం తెలంగాణ రాష్ట్ర మున్నూరు కావు సంఘ ప్రజలకు ఎంతో హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని కుల సంఘాలకు తప్పకుండా సమన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని తెలిపారు. మున్నూరు కావు సంఘ ప్రజలు ఏకతాటిపై నిలబడి అభివృాఎద్ధికి కృాఎషి చేయాలని తమ సమస్యలను ప్రభుత్వం దృాఎష్టికి తీసుకువెళ్లే దిశగా అడుగులు వేయాలని కోరారు.

# విద్యార్థులకు ఇంగ్లీషులో శిక్షణ తరగతులు

-విద్యార్థులు కష్టపడకుండా ఇష్టపడి చదవాలి -తద్వారా భావి భారత పౌరులు అవుతారు -మోటివేషనల్ స్పీకర్ రాము




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ఆధ్వర్యంలో పల్లవి మోడల్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ ఆంగ్లంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన 1500 మంది పదవ తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ రాము మాస్టర్ జ్ఞాన ధర్మ ఉస్మానియా ఫౌండేషన్ చైర్మన్ లు విద్యార్థులకు చాలా చక్కగా వివరించారు. పిల్లలు చక్కగా చదువుకొని అన్ని రంగాలలో ముందుండాలని మంచి నడవడిక కలిగి ఉండాలని, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అనేక ఉదాహరణలతో వివరించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ సురభి రవీందర్ రావు, అధ్యక్షులు డొల్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శి యాద నరేందర్, కోశాధికారి చింతల వెంకట స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, కరస్పాండెంట్స్ జగన్, రమణ వివిధ పాఠశాలలకు చెందిన కరస్పాండెంట్ లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నరేంద్ర మోడీ ప్రభుత్వం అవినీతికి కొత్త మార్గం



యాచారం మేజర్ న్యూస్ ( మార్చి12) ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలను మోసం చేయ డానికి అవినీతికి కొత్త మార్గం ఎంచుకున్నాడని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం అనంతరం మండల పరిధిలో నక్కర్త మేడిపల్లి లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు స్టడీ సర్కిల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జాన్ వెస్లీ మాట్లాడుతూ.బిజెపి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక చట్టం 2017 ను సవరణ చేసి 2018లో కొత్త చట్టాన్ని తీసుకొచ్చి. ఎలక్షన్ కమిషన్ లెక్కల ప్రకారం 2018 నుండి ఇప్పటివరకు 30 విడతల్లో 28 వేల ఎన్నికల బాండ్లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా () విక్రయించి.. వాటి విలువ సుమారు 16 వేల కోట్ల పైన నే ఉంటుందని తెలిపారు. అందులో బిజెపి పార్టీ కి 10122 కోట్ల రూపాయలు దండు కుందని ఇది అవినీతి కాదా అని ప్రశ్నించారు. బ్యాంకు కార్యకలాపాలన్నింటిని డిజిటలైజ్ చేసి ఎన్నికల బాండ్ల వివరాలను సుప్రీంకోర్టు మూడు వారాల గడువు ఇచ్చిన ఎన్నికల బాండ్ల వివరాలను పొందుపరిచి నేటికీ ఇవ్వలేకపోవటం ఆయన తప్పు పట్టారు. మోడీ ప్రభుత్వం తీసుకువస్తున్న ఒత్తిళ్ళ కారణంగానే జూన్ 30 వరకు గడువు కోరిందని. ఎన్నికల బాండ్ల వివరాలు బహిర్గతం చేయా లని డిమాండ్ చేశారు. ఈకార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల య ాద య ్య, బోడ సామేల్, జగదీష్,జిల్లా కమిటీ సభ్యులు ఆలంపల్లి, నర్సింహా,జగన్, కిషన్, రవికుమార్,ఈ, నర్సింహా, శ్యాం సుందర్, గోరింకల నర్సింహ, పెరుమండ్ల అంజయ్య,మండల కమిటీ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, చందు నాయక్,ఎ, జంగయ్య,యం.జే, వినోద్ కుమార్, మల్లేష్,ఫిరాటి వెంకటయ్య, పెద్దయ్య, కావలి జగన్, లాజర్. తదితరులు పాల్గొన్నారు.

## 14వ తేదిన మల్లేపల్లి ప్రభుత్వ ఐటిఐలో జాబ్ మేళా-జిల్లా ఉపాధి కల్పనాధికారి మైత్రిప్రియ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు హైదరాబాద్ నగరం మల్లేపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ.లోని జిల్లా ఉపాధి కార్యాలయంనందు ఈనెల 14వ తేదిన ఉదయం 10.00 గంటలకు ప్రత్యేక జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి మైత్రిప్రియ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో మూడు కంపెనీలు పాల్గొంటున్నాయని,150 ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. పదవ తరగతి,ఇంటర్మీడియేట్, డిగ్రీ,బి.ఇ.డి., తదితర విద్యార్హతలు గల అభ్యర్థులు ఈనెల 14వ తేదిన ఉదయం 10.00 గంటలకు మల్లేపల్లిలోని జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంనందు తమ బయోడేటా,విద్యార్హతల సర్టిఫికేట్లతో జాబ్ మేళాకు హాజరు కావాలని ఆమె కోరారు. ఇతర వివరాలకు ఎంప్లాయ్‌మెంట్ వెబ్‌సైట్‌ను లేదా ఫోన్ 8328428933 అనే నెంబర్‌ను సంప్రదించాలన్నారు.




ముషీరాబాద్‌లో మాజీ ఎం పీ అంజన్ కుమార్ యాదవ్ చలివెంద్రాన్ని ప్రారంభించారు.:ముషీరాబాద్ మేజర్ న్యూస్

## కవ్వగూడ మాజీ సర్పంచ్ రాజేందర్ చొరవతో రోడ్ల మరమత్తులు

శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చ్ 12) : శంషాబాద్ మండల పరిధిలోని కవ్వ గూడ గ్రామంలో గ్రామా నికి వెళ్లే దారి పూరక్తిగా ధ్వంసమౌడంతో ప్రయా నికులకు నిత్యం ఇబ్బం దులు ఎదు కుం టున్నారు అధికారులకు విన్నవించిన స్పందించక పోవడంతో కవ్వగూడ మాజీ సర్పంచ్ మెట్టు రాజేందర్ స్పందించి మరమత్తులకు చర్యలు చేపట్టారు. ఈ పనులను మాజీ వార్డు సభ్యులు దేవేందర్ దగ్గరుండి పర్య వేక్షిస్తు పనులు చేపడు తున్నారు. ఇందుకు కవ్వ గూడ ప్రజలు కృతజ్ఞతలు తెలియ చేవారు.



## గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 12): గ్రామ అభివృద్ధిలో పార్టీలకతీతంగా భాగస్వామ్యం కావాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. మంగళవారం కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డును ఎంపీపీ మంద జ్యోతిపాండు, మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ... గ్రామాల అభివృద్దే దేశ అభివృద్ధి అని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఉండెల బాబురావు, ఎకుల మల్లేష్, గుయ్యని సామయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.